RNI No : TELTEL/2022/85167

# పద్మక్రాంతి

( వాస్తవాలు వెలుగులోకి )

తెలుగు దినపత్రిక

సంపుటి : 03 | సంచిక : 173 | రంగారెడ్డి | ఎడిటర్ : గంజి వెంకటేశ్ | శుక్రవారం , జూన్ 13, 2025 | పేజీలు : 8 | వెల: 3 రూ

Volume: 03 | Issue :173 | Rangareddy | Editor: Ganji Venkatesh | Friday, June 13, 2025 |Pages:8 |Price: 3/-

## జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రుల్లో మార్పులు

- సీతక్కకు నిజామాబాద్ బాధ్యతలు

హైదరాబాద్,జూన్ 12(పద్మక్రాంతి):

తెలంగాణ ప్రభుత్వం జిల్లా ఇన్‌చార్జి మంత్రులను మారుస్తూ నిర్ణయం తీసుకున్నది. కేబినెట్‌లోకి కొత్తగా తీసుకున్న మంత్రులకు సైతం బాధ్యతలు అప్పగించింది. పాత మంత్రులకు కేటాయించిన జిల్లాలను మార్చింది. మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా గడ్డం వివేక్ వెంకటస్వామి బాధ్యతలు అప్పగించింది. నల్లగొండకు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఖమ్మం జిల్లాకు వాకిటి శ్రీహరి, ఆదిలాబాద్‌కు జూపల్లి కృష్ణారావు బాధ్యతలు అప్పగించింది. నిజామాబాద్ ఇన్‌చార్జిగా సీతక్క, కరీంనగర్‌కు తుమ్మల నాగేశ్వర రావు, మహబూబ్‌నగర్‌కు దామోదర్ రాజనర్సింహ, రంగారెడ్డి జిల్లాకు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, హైదరాబాద్ ఇన్‌చార్జిగా పొన్నం ప్రభాకర్, వరంగల్ జిల్లా ఇన్‌చార్జిగా పొంగులేటి శ్రీనివాస రెడ్డికి బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు.

## విమాన ప్రమాదంపై మోడీ దిగ్భ్రాంతి

- కేంద్రమంత్రి అమిత్ షా, రామ్మోహన్‌లతో ఆరా
- తక్షణం వెల్లి సహాయక చర్యలు పర్యవేక్షించాలని ఆదేశం

న్యూఢిల్లీ,జూన్12(పద్మక్రాంతి):





రిగుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే కుప్పకూలింది. ఈ ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అలాగే ప్రమాదంపై ఆరా తీశారు. కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో ఫోన్లో మాట్లాడిన ప్రధాని.. ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యల వేగవంతం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు వివరాలను తనకు అప్‌డేట్ చేయాలని కేంద్రమంత్రిని ఆదేశించారు. అటు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతోనూ ప్రధాని ఫోన్‌లో మాట్లాడారు. వెంటనే అహ్మదాబాద్ వెళ్లి పరిస్థితిని సమీక్షించాలని రామ్మోహన్ నాయుడు, అమిత్ షాకు ప్రధాని సూచించారు. విమాన ప్రమాదంపై దర్యాప్తు చేయనున్నట్లు పౌరవిమానయాన శాఖ వర్గాలు వెల్లడించాయి. అటు- ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) రంగంలోకి దిగింది. ఏఏఐబీ డీజీ, ఇతర అధికారులు ఘటనాస్థలానికి బయ-ల్దేరారు. ప్రమాదానికి గల కారణాలపై వారు సమీక్ష చేపట్టనున్నారు. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ-171 విమానం కాసేపటికే కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో అందులో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 169 మంది భారతీయులు.. 53 మంది బ్రిటన్ పౌరులు. ప్రయాణికుల్లో గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపానీ కూడా ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.




## ఇదొక ఘోర విషాద ఘటన

- సంతాపం ప్రకటించిన విదేశాంగ శాఖ

అహ్మదాబాద్,జూన్12(పద్మక్రాంతి):

అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాద దుర్ఘటనపై కేంద్ర విదేశాంగ శాఖ ప్రకటన చేసింది. ఈ ప్రమాదంలో చాలా మంది మరణించినట్లు- వెల్లడించింది. అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఘటన మాటలకందని పెను విషాదం. ఇప్పటివరకు ఉన్న అప్‌డేట్ ప్రకారం ఇందులో చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస-ున్నాం. మృతుల్లో ఎక్కువ మంది విదేశీయులు ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ తెలిపారు. ఘటనకు సంబంధించిన అప్‌డేట్స్‌ను సంబంధిత శాఖకు ఎప్పటికప్పుడు పంచుకుంటాయని పేర్కొన్నారు. ప్రాణ నష్టంపై ఇప్పుడు కచ్చితమైన అంచనాకు రాలేమని, పూర్తి వివరాలకు మరికొంత సమ-యం పడుతుందని ఆయన తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ-171 విమానం కాసేపటికే కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో అందులో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 169 మంది భారతీయులు.. 53 మంది బ్రిటన్ పౌరులు. ప్రయాణికుల్లో గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపానీ కూడా ఉన్నారు. ఘటనాస్థలంలో సహా-యక చర్యలు కొనసాగుతున్నాయి.



## ప్రమాదంపై సిఎం రేవంత్ రెడ్డి విచారం

హైదరాబాద్,జూన్12(పద్మక్రాంతి):

అహ్మదాబాద్ లో జరిగిన ఎయిర్ ఇండియా విమానం కూలిపోయిన దుర్ఘటనపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగినప్పుడు విమానంలో దాదాపు 200 మందికిపైగా ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారనే సమాచారం తెలియటంతో.. అందరూ సురక్షితంగా ఉండాలని ఆయన భగవంతుడిని ప్రార్థించారు. బాధితులను, వారి కుటుంబాలను ఆదుకోవడానికి వీలైనంత వేగంగా సమర్థవంతంగా సహాయక చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

- మెడికల్ కాలేజీ హాస్టల్ భవన పునర్నిర్మాణం
- ప్రమాదంలో రమేశ్ అనే వ్యక్తి మృత్యుంజయుడు
- టాటా గ్రూప్ సంస్థ ప్రకటన విడుదల




అహ్మదాబాద్,జూన్ 12(పద్మక్రాంతి):

అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనపై టాటా గ్రూప్ స్పందించింది. ఈ విమాన ప్రమాద మృతుల కుటుంబాలకు టాటా గ్రూప్ ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ఆ యా కుటుంబాలకు రూ. కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తామని వెల్లడించింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల వైద్య ఖర్చులన్నీ భరిస్తామని టాటా గ్రూప్ సంస్థ ఈ సందర్భంగా స్పష్టం చేసింది. బీజే మెడికల్ కాలేజ్ హాస్టల్ భవనాన్ని పునర్నిర్మిస్తామని వెల్లడించింది. ఈ మే-రకు గురువారం టాటా గ్రూప్ ఎక్స్ వేదికగా స్పందించింది. మరోవైపు ఈ ప్రమాద ఘటన నుంచి ఒకరు ప్రాణాలతో బయటపడ్డారని అహ్మదాబాద్ నగర పోలీస్ కమిషనర్ వెల్లడించారు. 11ఏ సీటు- ప్రయాణికుడు రమేశ్ బతికారన్నారు. ఈ ప్రమాదం నుంచి బయటపడిన రమేశ్ బిశ్వాస్‌కు ఆసుపత్రిలో చికిత్స జరుగుతోందని వివరించారు. ఈ ప్రమాద మృతుల సంఖ్యపై ఇప్పుడే తామేమీ చెప్పలేమన్నారు. నివాస ప్రాంతంలో విమానం కూలినందున మృతుల సంఖ్య ఎక్కువే ఉండ వచ్చని అహ్మదాబాద్ నగర పోలీస్ కమిషనర్ అభిప్రాయపడ్డారు. జూన్ 12వ తేదీ మధ్యాహ్నం 1.39 గంటలకు అహ్మదాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి లండన్‌కు ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయింది. ఆ కొన్ని నిమిషాలకే ఆ విమానం కుప్పకూలింది. ఈ ఘటనలో 241 మంది మరణించారు. వీరిలో 229 మంది ప్రయాణికులు, 12 మంది విమాన సిబ్బంది ఉన్నారు. న్యూఢిల్లీ నుంచి వయా అహ్మదాబాద్ మీదగా లండన్‌కు ఈ విమానం వెళ్తోంది. మరోవైపు ఈ ఘటనపై సమగ్ర విచారణ జరుపుతామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఈ ఘటన జరిగిన వెంటనే కేంద్ర మంత్రులు అమిత్ షా, రామ్మోహన్ నాయుడులు వేర్వేరుగా అహ్మదాబాద్‌కు చేరుకుని ఉన్నతాధికారులతో పరిస్థితిని సమీక్షించారు.



## మెడికల్ కాలేజీ హాస్టల్‌పై కూలిన విమానం

- ప్రమాదంలో ఐదుగురు వైద్య విద్యార్థుల మృతి
- క్షతగాత్రులను ఆస్పత్రికి తరలింపు
- మృతుల సంఖ్యపై సందిగ్ధం

అహ్మదాబాద్,జూన్ 12(పద్మక్రాంతి):

గుజరాత్‌లో ఘోర విమాన ప్రమాదం చోటు చేసుకున్న క్రమంలో విమానం బిజె ప్రభుత్వ మెడికల్ కాలేజ్ విద్యార్థుల హాస్టల్ భవనాలపై కూలింది. ఈ ప్రమాదంలో పలువు వైద్య విద్యార్థులు మృతి చెందినట్లు తెలుస్తోంది. భోజన సమయం కావడంతో అధికశాతం మంది విద్యార్థులు హాస్టల్‌లోనే ఉన్నారు. అదే సమయంలో విమానం కూలిపోయింది. దీంతో పలువు విద్యార్థులు మృత్యువాత పడినట్లు సమాచారం. విమానం హాస్టల్ భవనంపై కూలిపోవడంతో భవనాలకు మంటలు అంటుకున్నాయి. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. గాయపడిన వైద్య విద్యార్థులను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అహ్మదాబాద్‌లో ప్రమాదానికి గురైన ఎయిర్ ఇండియా విమానం ఫ్లయిట్ నెంబర్ ఏఐ-171 జనావాసాల్లో పడింది. దీనిలోని కొన్ని భాగాలు అక్కడే ఉన్న బీజే మెడికల్ కాలేజీ యూజీ హాస్టల్ భవనాలపై పడ్డాయి. దీంతో భారీ ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ దుర్ఘటనలో ఐదుగురు విద్యార్థులు చనిపోయినట్లు ఓ ఆంగ్ల మీడియా ఛానల్ పేర్కొంది. కనీసం పలువురు విద్యార్థులు తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. మృతి చెందిన వారిలో నలుగురు అండర్ ఎంబీబీఎస్, ఒక పీజీ విద్యార్థి ఉన్నారు. ప్రమాదం జరిగిన నిమిషాల్లో సహాయక సిబ్బంది అక్కడికి చేరుకోవడంతో పలువురిని సురక్షితంగా బయటకు తీశారు. విద్యార్థుల భోజనాలు చేస్తున్నప్పుడు ఈ ఘటన చోటు- చేసుకోవడంతో మెస్‌లో ప్లేట్లు-, ఆహారం చిందరవందరగా పడిన దృశ్యాలు వైరల్‌గా మరాయి. ప్రస్తుతం మూడు ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు సహా-యక చర్యలు చేపట్టాయి. వడోదర నుంచి మరో రెండు బృందాలను ఇక్కడికి తరలిస్తున్నారు. ప్రమాదస్థలి నుంచి అహ్మదాబాద్ సివిల్ ఆస్పత్రి వరకు గ్రీన్‌కారిడార్‌ను ఏర్పాటు- చేశారు.

## చట్టం ముందు అందరూ సమానులే

కాళేశ్వరం కమిషన్ ముందు కెసిఆర్ హాజరుపై కోదండరామ్

హైదరాబాద్,జూన్12(పద్మక్రాంతి):



చట్టానికి ఎవరూ అతీతులు కారని, ప్రజా సొమ్మును ఇష్టారీతిన ఖర్చు చేయడం వల్లే కమిషన్ ఎదుట మాజీ సీఎం కేసీఆర్ విచారణకు హాజరయ్యారని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఆయన హయాంలో రూ.లక్ష కోట్లు- వెచ్చించి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారని, ఈ నేపథ్యంలో కేసీఆర్ విచారణకు హాజరైనందుకు కొందరు రాద్ధాంతం చేయడం సరికాదన్నారు. నాంపల్లిలోని టీజేఎస్ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ జనసమితి గ్రేటర్ హైదరాబాద్ ప్లీనరీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కోదండరాం పార్టీ జెండా ఎగురవేశారు. ప్రొఫెసర్ జయంశంకర్, అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తప్పు చేస్తే చట్టం ముందు ఎవరైనా నిలబడి సమాధానం చెప్పాల్సిందేనన్నారు. కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం కూలిపోయి, అప్పులు మాత్రం మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. కమిషన్ ఎదుట కేసీఆర్ నిజాలు చెబితే బాగుంటు-ందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను వింటు-ందని, కేసీఆర్ పాలనలో అలాంటి అవకాశమే లేదన్నారు. రానున్న కాలంలో తెలంగాణ జనసమితిని మరింత బలోపేతం చేయాలని సూచించారు. నగర అధ్యక్షుడు ఎం.నర్సయ్య అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ప్రొఫెసర్ హరగోపాల్, తెలంగాణ జనసమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ-్వర్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బైరి రమేశ్, పల్లె వినయ్, నగర ప్రధాన కార్యదర్శి రాంచందర్, కార్మిక విభాగం అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్, మహిళా విభాగం అధ్యక్షురాలు లక్ష్మి, కార్యదర్శి పుష్పలతగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విమాన దుర్ఘటన మహా విషాదం

- ఘటనా స్థలిని పరిశీలించిన రామ్మోహన్, అమిత్ షా
- దుర్ఘటనపై సమగ్ర దర్యాప్తు
- కుట్ర కోణం ఉంటే ఎవ్వరినీ వదలం
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

అహ్మదాబాద్,జూన్ 12(పద్మక్రాంతి):



అహ్మదాబాద్ విమాన ప్రమాదం ఘటన మహావిషాదమని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. మృతుల్లో చిన్నారులు సైతం ఉన్నారన్నారు. ఈ విమాన ప్రమాద ఘటన తెలిసిన వెంటనే గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అహ్మదాబాద్ చేరుకున్నారు. అనంతరం విమాన ప్రమాద ఘనట చోటు-చేసుకున్న ప్రదేశానికి ఆయన చేరుకుని.. ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. విమాన ప్రమాద ఘటన తీరును ఉన్నతాధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయిలో పరిశీలన కోసమే తాను అహ్మదాబాద్ వచ్చినట్లు- తెలిపారు. ఈ విమాన ప్రమాద ఘటన దురదృష్టకరమని ఆయన అభివర్ణించారు. అన్ని విభాగాల సమన్వయంతో సహాయక చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ ప్రమాద ఘటనపై పూర్తి స్థాయిలో నిష్పాక్షికమైన సమగ్ర దర్యాప్తు చేస్తామని స్పష్టం చేశారు. విమాన ప్రమాదం ఎందుకు జరిగిందో దర్యాప్తు చేస్తామన్నారు. విమాన ప్రమాద బాధ్యులను ఉపేక్షించమని కేంద్రం మంత్రి రామ్మోహన్ నాయుడు ఈ సందర్భంగా ప్రకటించారు. మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సాన-ుభూతిని తెలిపారు. అయితే మృతుల సంఖ్యలను కనుగోనవలసి ఉందిని ఉందన్నారు. ఈ విమాన ప్రమాదంలో మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా ఉన్నారని తెలిసి చాలా బాధగా ఉందని తెలిపారు. ఈ విమానంలో ఇతర దేశాలకు చెందిన జాతీయులు సైతం ఉన్నారని చెప్పారు. ఈ విషాదకరమైన, భయంకరమైన సంఘటనతో తాను పూర్తిగా షాక్ అయ్యానన్నారు. తాను ఇప్పటికీ షాక్‌లోనే ఉన్నానని తెలిపారు. ప్రధానమంత్రి మోదీ తనకు ఫోన్ చేసి సంఘటన స్థలంలో ఉండమని కోరారని వివరించారు. ఈ సమయంలో, నేను ప్రయాణీకులు, వారి కుటుంబాల గురించి మాత్రమే ఆలోచించగలనన్నారు. అనేక సంస్థలు సహాయక చర్యలలో నిమగ్నమై ఉన్నాయని గుర్తు చేశారు. బాధితులకు అన్ని రకాల సహాయం అందిస్తున్నామన్నారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుగుతోంది. అన్ని కోణాల్లో లోతైన, నిష్పాక్షికమైన దర్యాప్తు చేస్తాం. అధికారులతో సమావేశం అనంతరం మరిన్ని వివరాలు అందిస్తాం. విమానంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ ఉన్నారు. ఈ ప్రమాదానికి బాధ్యులను ఉపేక్షించం అన్నారు. మరోవైపు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అహ్మదాబాద్ చేరుకున్నారు. ఆయన సైతం సంఘటన స్థలానికి వచ్చారు. ప్రమాద ఘటనపై ఉన్నతాధికారులతో ఆయన మాట్లాడారు. సహాయక చర్యలపై ఆరా తీశారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
తెలుగు దినపత్రిక

# సంపాదకీయం

## పార్టీల్లో ప్రజాస్వామ్యం బలపడాలి !

తెలుగుదేశం పార్టీ ఏర్పడిన నాటి నుంచి ఏనాడూ ఏకపక్షంగా వ్యవహరించలేదు. కుటుంబం అదుపులో పార్టీ ఉన్నా ఉమ్మడి నిర్ణయాలు, ప్రజాస్వామ్య విధానాలతో ముందుకు సాగుతోంది. గతేడాది కూటమిగా జనసేన, బిజెపితో కలసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరవాత కూడా తెలుగుదేశం పార్టీ ఏనాడూ ప్రజాస్వామిక గీతను దాటలేదు. లోకేష్‌ను తన వారసుడిగా పార్టీలో ఎదిగేలా చేస్తున్నా..టిడిపి ఎప్పుడూ ప్రజల పక్షంగానే సాగుతోంది. పవన్ కళ్యాణ్ జనసేన, బిజెపిల కలయికతో ఇప్పుడు ఎపిలో కూటమి ఓ మంచి పాలన అందించగలుగుతోంది. తెలంగాణలో కాంగ్రెస్ మాత్రం ఇంకా అధిష్టానం అడుగులకు మడుగులు ఒత్తుతూ సాగుతోంది. కాంగ్రెస్ తన విధానాలు మార్చుకోవడం లేదు. పార్టీ సోనియా కుటుంబం కబంధ హస్తాల్లో ఉండడం వల్ల ప్రతి నిర్ణయానికి స్వేచ్ఛగా వ్యవహరించే అవకాశం లేదు. అందుకే సిఎం రేవంత్ రెడ్డి ప్రతి చిన్ని విషయానికి ఢిల్లీకి పరుగెత్తాల్సి వస్తోంది. మంత్రివర్గ విస్తరణ ఏడాదిన్నర దాటిన తరవాత చేపట్టినా, శాఖల కేటాయింపు కూడా మళ్లీ అధిష్టానం నిర్ణయంతో వారి కనుసన్నల్లోనే సాగాయి. బిఆర్ఎస్‌లో కూడా కెసిఆర్, కెటిఆర్ నిర్ణయాలే ఫైనల్. వారికీ కాంగ్రెస్‌కు పెద్దగా తేడా ఉండదు. కానీ తెలుగుదేశంలో పోలిట్ బ్యూరో,కార్యవర్గం తదితర ఏర్పాట్లు ఉన్నాయి. భారతదేశం పునాదులే ప్రజాస్వామి క వ్యవస్థపై ఉన్నాయి. రాజకీయ పార్టీలు కూడా ఇదే విధానం అవలంబించి, ప్రజల్లో ఉన్నంతకాలం మనగలుగుతాయి. అలాకాకుండా ఏకపక్ష, నిరంకుశ, కుటుంబ పాలనకు కట్టుబడితే అవి కాలక్రమంలో అంతర్థానం అవుతాయి. తెలుగుదేశం పార్టీని స్థాపించిన స్వర్గీయ ఎన్టీ రామారావు ఓ ఉదాత్త ఆశయంతో రాజకీయాల్లోకి వచ్చారు. ఆయన ఉన్నంత కాలం పార్టీని అదే ఆశయంతో నడిపించారు. పార్టీ ఏర్పాటుతో బడుగు, బలహీనవర్గాలకు రాజకీయ ప్రవేశం దక్కింది. ఎందరికో టిడిపి రాజకీయ ఆశ్రయం ఇచ్చింది. రాజకీయాల్లో ఒకప్పుడు పెత్తందారులే ఉండేవారు. ఎన్టీఆర్ వచ్చాక పరిస్థితి మారింది. బడుగు,బలహీన వర్గాలు ఎందరో రాజకీయాంగా ఎదిగారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో గతంలో ఎప్పుడూ లేనంతగా మార్పులు తీసుకుని రావడంలో టిడిపి కీలక భూమిక పోషించింది.ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నా ప్రజల్లో నిరంతరంగా నిలిచి వారితో కలసి నడిచిన పార్టీగా ఇప్పటికీ టిడిపి ప్రధాన భూమిక పోషిస్తోంది. ప్రధానంగా బడుగు, బలహీన, అణగారిన వర్గాలకు రాజకీయ వేదికగా నిలిచింది. పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం నింపింది. చంద్రబాబు నాయుడు పార్టీ పగ్గాలు అందుకున్నాక కూడా పార్టీని నిరంతరం ప్రజల్లో ఉండేలా చేయడంలో విజయం సాధించారు. ఆ మేరకు కృతకృత్యులు అయ్యారు. ఇది ప్రజల పార్టీ అని నిరూపించడం వెనక ఆయన శ్రమ ఉంది. అలాగే ఏనాడూ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోలేదు. తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ కాలం నుంచి నేటి వరకు అధికారంలో ఉన్నా..లేకున్నా ప్రజల్లో నిలవడానికి కూడా కారణం అదే. అంకితభావం కలిగిన కార్యకర్తలు తోడుగా ఉన్నారు. పార్టీలోకి ఎందరో వచ్చినా.. ఎందరో వెళ్లినా, అధికారంలో ఉన్నా, అధికారంలో లేకున్నా పార్టీ మాత్రం ప్రజాస్వామ్య విలువలు చెక్కుచెదరలేదు. ఓ రకంగా చెప్పాలంటే చంద్రబాబు దక్షతకు ఇది నిదర్శనం. దేశంలో ఎన్నో పార్టీలు వచ్చాయి. పోయాయి. ఎందరో తెరమరుగు అయ్యారు. ఎన్నో పార్టీలు ప్రజల నుంచి దూరం అయ్యాయి. అయితే టిడిపి మాత్రం తన ఉనికిని చాటుతూ ప్రజల్లో నిరంతరంగా ఉండేలా ఎప్పటి కప్పుడు తన ప్రణాళికలు మార్చుకుంటూ ముందుకు సాగడంలో నాయకత్వం చేస్తున్న కృషిని అభినందించాల్సిందే. తేడాది మరోమారు టిడిపి అధికారంలోకి వచ్చింది. జగన్ ఐదేళ్ల పాటు ఎంతగా వేధించినా, రాష్ట్రాన్ని పక్కదాని పట్టించి అభివృద్ధిని పక్కన పడేసినా టిడిప తన పోరాటాన్ని వీడలేదు. కాలనుగణంగా ఎన్‌డిఎతో కలసి పోరాడింది. అంతిమంగా ఎపి అభివృద్ధి లక్ష్యంగా ఇప్పుడు అడుగులు వేస్తున్నారు. చంద్రబాబు 14 ఏళ్లు అధికారంలో, ఓ 15 ఏళ్లు విపక్షంలో ఉన్నా.. పార్టీని ఎక్కడా పట్టు సడలకుండా కాపాడుకోగలిగారు. కొందరు నేతలు పార్టీని విడిచి వెళ్లినా పట్టించుకోలేదు. గత ఐదేళ్లలో జగన్ చంద్రబాబునే టార్గెట్ చేసి,టిడిపిని అణచివేయాలని చూశారు. కేసులతో నేతలను జైల్లో వేయించారు. అలాగే అనేక రకాలుగా విధ్వంస పాలన చేసారు. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను పట్టించుకోలేదు. ఇదంతా విపక్షాల దుష్ప్రచారంగా ప్రచారం చేశారు. అయినా టిడిపి ఎక్కడా చెక్కుచెదరలేదు. తన పట్టును వీడలేదు. అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేసింది. ప్రజల్లో విశ్వాసం కలిగించింది. ఓ రకంగా చెప్పాలంటే ప్రాంతీయ పార్టీల్లో గట్టిగా నిలబడ గలిగిన పార్టీల్లో తెలుగుదేశం ముందుంటుంది. కానీ తెలంగాణలో బిఆర్ఎస్ నిత్యం సంక్షోభాలతో సాగుతోంది. కేవలం అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే నేతలు వెన్నంటి ఉన్నారు. కెసిఆర్ నిరంకుశ విధానాలు ఆ పార్టీని దెబ్బతీసాయి. ఈ విధానాలపై ఇప్పటికీ ఆత్మవిమర్శ చేసుకోవడం లేదు. జగన్ లాగే అప్పులు చేసి, రాష్ట్రాన్ని దివాళా తీయించారు. ప్రజలు ఆదరించి అక్కున చేర్చుకుంటే కేసిఆర్ వారికే పంగనామాలు పెట్టి, పాలనలో దొరలపోకడలను చొప్పించి, నిరంకుశ విధానాలను అనుసరించారు. ప్రజలు ఇలాంటి పార్టీ మనకొద్దని ఎన్నికల్లో ఓడించారు. కానీ అధికారం చేపట్టిన కాంగ్రెస్ కూడా తన విధానాలు మార్చుకోకుండా ఏడాదిన్నరలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను మూటగ్టటుకుంది. ప్రజాస్వామ్యబద్ధంగా ఉన్న బిజెపిలో మోడీ నిరంకుశ విధానాలతో పార్టీని దిగజార్చారు. ఎన్‌డిఎ పక్షాలతో ఇప్పుడు ఆ పార్టీ నిలబడ్డా.. అవే విధానాలను మోడీ కొనసాగిస్తే..బిజెపిని కూడా ప్రజలు దూరం చేసుకుంటారని. మోడీ ద్వయం అనుసరించిన నిరంకుశ విధానాల కారణంగా గతేడాది ఎన్నికల్లో గట్టి పోటీని ఎదుర్కోవాల్సి వచ్చింది. కాంగ్రెస్ ముక్త భారత్ నినాదంతో ప్రజలను పట్టించుకోక పోవడంతో ప్రజలు మోడీకి కూడా చెక్ పెట్టేంత పని చేసారు. ఇదో హెచ్చరికగా మోడీ గుర్తించాలి. తాము కోరుకున్న 400 సీట్ల లక్ష్యం సాధించడం లో వెనుక బడడమే గాక, విపక్షాల నుంచి గట్టి పోటీని ఎదుర్కోవలసి వచ్చింది. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలు. ప్రజల ఆకాంక్షలను పట్టించుకోని ఏ పార్టీ అయినా మట్టి కరవక మానదు. తాత్కాలిక ఉద్రేకాలతో ప్రజలు ఎల్లకాలం దీవించరు. దేశం కావచ్చు, రాష్ట్రం కావచ్చు ప్రజాస్వామ్య బద్ధంగా పాలన సాగాలి.

# మోగిన బడిగంటలు

- ముగిసిన వేసివి సెలవులు
- తెరుచుకున్న స్కూళ్లు

హైదరాబాద్,జూన్12(పద్మక్రాంతి):

బడి గంటలు మోగాయి. ఎండలు తగ్గకున్నా వాతావరణం మాత్రం చల్లబడింది. జూన్ 12 కావడంతో స్కూళ్లు తెరుచుకున్నాయి. వేసవి సెలవులు ముగియడంతో కొత్త అందాలు సంతరించుకొన్నాయి. తెలుగు రాష్ట్రాల్లోపాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. వేసవి సెలవుల అనంతరం గురువారం నుంచి తెరుచుకున్నాయి. చిన్నారుల రాకతో ఏపీ, తెలంగాణల్లోని విద్యాసంస్థల వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఏపీ ప్రభుత్వం నేటి నుంచే 'తల్లికి వందనం' నిధులను జమచేయనుంది. తొలిరోజునే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేయనున్నారు. నెలన్నర నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ చిన్నారుల కిలకిల రావాల ఆనందహేల గలగలా సవ్వడి చేసింది. అడుగులో అడుగు వేస్తూ బాల సైనికులు బడి ఒడిలోకి అడుగుపెట్టారు. వేసవి సెలవుల తర్వాత రాష్ట్రంలోని 41 వేల స్కూళ్లు, గురుకులాలు, వసతిగృహాలు గురువారం తెరుచు కొన్నాయి. దీంతో దాదాపు 60 లక్షల మంది విద్యార్థులు తిరిగి బడిబాటపట్టనున్నారు. ఇన్నాళ్లు సెలవుల మజాను ఆస్వాదించి.. ఆటలు పాటలతో గడిపిన చిన్నారులంతా సోమవారం నుంచి చదువుల ప్రపంచంలోకి అడుగుపెట్టనున్నారు. నేపథ్యంలో ప్రభుత్వ బడులను మరింత బలోపేతం చేసే, విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు పాఠశాల విద్యాశాఖ పటిష్ఠ కార్యాచరణను సిద్ధం చేసింది. నూతన విద్యాసంవత్సరం లో చేపట్టే కార్యక్రమాలతో పాఠశాల విద్య, సమగ్ర శిక్ష, స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ టెక్నాలజీ (సైట్)లకు అధికారులు వేర్వేరు ప్రణాళికలను రూపొందించారు.



# యూపిఎ పేమెంట్లపై పన్ను బాదుడు

- దుమారం చెలరేగడంతో వెనక్కి తగ్గిన కేంద్రం
- భాగస్వామ్య పక్షాల ప్రభావం లేకుండా మోడీ నిర్ణయాలు

న్యూఢిల్లీ,జూన్12(పద్మక్రాంతి):




మోడీ గత పదేళ్ల ప్రభుత్వానికి, ఎన్‌డిఎ పక్షాలతో మద్దతుతో నడుస్తున్న ఏడాది పాలనకు పెద్దగా తేడా కనిపించడం లేదు. తనదోవన తాను నడుస్తున్నారు. దేశంలో అనేకానేక సమస్యలు ఉన్నా వాటిని పట్టించుకోవడం లేదు. జూన్ 9 నాటికి ఎన్‌డిఎ ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకుంది. మద్దతు ఇస్తున్న ప్రధాన పార్టీల్లో టిడిపి,జెడియూ లు తమ స్వలాభం కోసం పనిచేసు కుంటున్నారు. నితీశ్ కేవలం బీహార్ వ్యవహారాలకే పరిమితం అయ్యారు. వచ్చే ఎన్నికల్లో గులవడం కోసం కేంద్రం నుంచి పనులు చేయించుకునే పనిలో పడ్డారు. అలాగే చంద్రబాబు కూడా ఎపిని పునరుద్దరించుకునే పనిలో అనేకానేక పథకాలు, నిధుల విడుదల కోసం పనిచేసుకుంటున్నారు. పోలవరం, అమరావతి, బనకచర్ల వంటి ప్రాజెక్టులను పట్టాలకెక్కించుకునే పనిలో ఉన్నారు. ఈ ఇద్దరికీ ఉమ్మడిగా దేశం గురించి ఆలోచించి మోడీని డైరెక్ట్ చేసేంతగా దృష్టి పెట్టడం లేదు. యూపిఎ పేమెంట్లపై ట్యాక్స్ విధించాలన్న దుమారం చెలరేగింది. దీనిని కేంద్రం ఖండించినా ఎక్కడో నిప్పులేనిదే పొగరాదు. దీనిపై తాత్కాలికంగా నిర్ణయం వాయిదా వేసి ఉంటారు. ఇలాంటి వాటిపైనా డబ్బులు గుంజాలనే ఆలోచనలో మోడీ ఉన్నారు.

ఇప్పటివరకు యూపీఐ మీద ఎలాంటి ఛార్జీలను విధించడం లేదు. అయితే త్వరలోనే ఈ లావాదేవీలపై కూడా ఛార్జ్‌లను వసూలు చేయాలని కేంద్రం భావిస్తున్నట్టు- వార్తలు వచ్చాయి. ఆ వార్తలను తాజాగా ఆర్థిక శాఖ ఖండించింది. డిజిటల్ లావాదేవీలను నిర్వహించడం వల్ల ఖర్చులు పెరుగుతున్నాయని బ్యాంకులు, చెల్లింపు సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. దీంతో వీరికి సహకరించేందుకు మర్చెంట్ డిస్కౌంట్ రేట్‌లను వసూలు చేయాలని కేంద్రం ఆలోచిస్తోందని వార్తలు వచ్చాయి. అయితే ఆ వార్తలు కేవలం ఊహాజనితాలని, ఛార్జీలు వసూలు చేసే ఆలోచన లేదని ఆర్థిక శాఖ తెలిపింది. యూపీఐ ద్వారా 3000 రూపాయల పైచిలుకు చెల్లింపులు జరిగితే ఎండీఆర్ ఛార్జీలను వసూలు చేస్తారని జాతీయ మీడియా పేర్కొంది. నిజానికి 2020 నుంచి జీరో ఎండీఆర్ పాలసీ అమల్లో ఉంది. ఇలాంటి వాటిపై ప్రజ్లో ఆందోళన వస్తున్నా టిడిపి లాంటి పార్టీ కూడా పట్టించుకోవడం లేదు. ఎన్‌డిఎకు మద్దుతగా ఉన్నామన్న విషయం మరచిపోయారేమో. తెలుగుదేశం, జనతాదళ్ యునైటెడ్ పొత్తుతో మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మోడీ ఇలాంటి నిర్ణయాలపై భాగస్వామ్య పక్షాలతో చర్చించడం లేదు. చంద్రబాబు, నితీశ్ కుమార్‌లు కూడా వీటిని అడగడం లేదు. తెలుగుదేశం, జెడి(యు) పార్టీలకు ఎన్‌డిఎ ప్రభుత్వంలో అత్యున్నత భాగస్వామ్యం పొందే అవకాశం లభించింది. ఈ అవకాశం అన్నిప్రాంతీయ పార్టీలకు లభించలేదు. గత సార్వత్రిక ఎన్నికల్లో అనూహ్య పరిణామాలు తలెత్తడంతో ప్రస్తుతం బిజూ జనతాదళ్, బహుజన సమాజ్, జననాయక్ జనతా,టిఆర్ఎస్, అన్నాడిఎంకె ఈ ఐదు ప్రాంతీయ పార్టీల ఉనికి దెబ్బతింది. ఇవి తిరిగి కోలుకుంటాయన్న నమ్మకం కూడా కలగడం లేదు. ఈ పార్టీలన్నీ పార్లమెంట్‌లో తమ గొంతు వినిపించే అవకాశాన్ని కోల్పోయాయి. ఈ పార్టీలన్నీ ఒకప్పుడు ముఖ్యమంత్రులను,ఒకానొక సందర్భంలో పార్లమెంట్ కు విశేష సంఖ్యలో ఎంపిలను పంపించినవేనని గుర్తించాలి. 1997లో బిజూ జనతాదళ్ ఆవిర్భవించింది. అప్పటి నుంచి ఎలాంటి ఎదురీత లేని పార్టీ ఇప్పుడు పార్లమెంట్‌లో తన ప్రాతినిధ్యం అన్నది లేకుండా పోయింది. మొట్టమొదటిసారి 2009 తరువాత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ పార్టీ మెజార్టీ సాధించుకోలేకపోయింది. గత 24 ఏళ్లుగా తిరుగులేని ముఖ్యమంత్రిగా నెగ్గుకుంటూ వచ్చిన నవీన్ పట్నాయక్ ఇప్పుడు పక్కకు తప్పుకోవలసి వచ్చింది. ప్రాంతీయ పార్టీల్లో ఒకప్పుడు మిగతా పార్టీలన్నిటినీ తుడిచిపెట్టేసిన బిజూ జనతాదళ్ పార్టీ ఇప్పుడు ఈ ఏడాది ఒక్క సీటు కూడా సాధించలేని స్థితికి దిగజారిపోయింది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతికి చెందిన బహుజన్ సమాజ్ పార్టీది కూడా ఇదే పరిస్థితి. ఒకప్పుడు దళితుల గొంతుగా గుర్తింపు పొందిన బిఎస్పీ ఉత్తరప్రదేశ్‌లో తన పట్టును కోల్పోయే పరిస్థితి దాపురించింది. హర్యానాలో ఉత్తర ఎగువ నియోజక వర్గంలో జననాయక్ జనతా పార్టీ కూడా రాష్ట్రంలోని తనకున్న పది స్థానాలను కోల్పోయింది. ఇంకా దక్షిణాదిలో తమిళనాడుకు చెందిన ఆల్ ఇండియా అన్నా ద్రవిడ మున్నేట్ర కజగం (ఎఐఎడిఎంకె)ను అగ్రనటుడు, ఎంజిఆర్ స్థాపించగా, తరువాత నటి జయలలిత సారథ్యం వహించారు. ఆమె ఉన్నంతకాలం పార్టీ బాగా నడిచింది. ఆటుపోట్లను ఎదుర్కొంది.. కానీ ఇప్పుడా పార్టీకి మనుగడ లేనట్టుగానే భావించాలి. ఇక తెలంగాణలోనూ దశాబ్దం పాటు పాలించిన కెసిఆర్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరంగా ఓటమి చెందారు. ఆరు నెలల వ్యవధిలో వచ్చిన పార్లమెంట్ ఎన్నికల్లో 17 ఎంపి సీట్లలో ఒక్కటి కూడా గెలవలేదు. ప్రజల్లో పునాది వేసుకుంటే తప్ప నిలబడవని గుర్తించాలి. టిడిపి అలాకాకుండా ప్రజలతో నిరంతరాయంగా పెనవేసుకుని ముందుకు సాగేలా చేసుకోవడం వల్లనే నిలబడ గలిగింది. తన ప్రజాస్వామ్య మూలాలను ఎక్కడా వదులుకోకపోవడం వల్లనే ఇది సాధ్యం అయ్యింది. అందువల్ల కేంద్రంలో కీలకంగా ఉన్నందున, ప్రజావ్యతిరేక నిర్ణయాలను అంతర్గతంగా చర్చించాలి. జిఎస్టీ వంటి బాదుళ్లపైనా చర్చించాలి. అలాగే యూపిఎ పేమెంట్లపైనా చర్చించాలి. అప్పుడే చంద్రబాబుకు విలువ పెరుగుతుంది. భాగస్వామ్య పక్షాలు పట్టుబిగిస్తేనే ప్రజాస్వామ్య వ్యతిరేక నిర్ణయాలపై మోడీ వెనకడుగు వేస్తారు.

# రైతులకు అండగా ప్రభుత్వం

**దిగుబడులతో రైస్‌బౌల్‌గా తెలంగాణ**

హైదరాబాద్,జూన్12(పద్మక్రాంతి):



తెలంణ వ్యవసాయం గాడిన పడుతోంది. అన్నదాతకు అన్ని విధాలుగా అండ దొరికిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వారిని ముందుకు నడిపించేదిగా ఉంటోంది. తెలంగాణ దేశానికి రైస్‌బౌల్‌గా మారిందని ఇటీవలే మంత్రి తుమ్మల ప్రకటించారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఇంకా రైతులు ఆందోళన చేస్తూనే ఉన్నారు. మృగశిర ప్రవేశించి మళ్లీ నాట్లు పడుతున్న వేళ ఇంకా ధాన్యం కొనుగోళ్లు పూర్తి కాలేదు. అయితే రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు జరిగినా ఇంకా ధాన్యం వస్తూనే ఉంది. ఇదంతా కూడా పెరిగిన ధాన్యం దిగబడులకు నిదర్శనంగా చూడాలి. వ్యవసాయాభివృద్ధిలో తెలంగాణ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నది. ఇటీవల వరి సదస్సులో మంత్రి చేసిన ప్రకటన ఇందుకు నిదర్శనంగా చూడాలి. ఉచిత విద్యుత్ వంటి చర్యలు ధాన్యం దిగుబడులకు నిదర్శనంగా చూడాలి. అయితే ధాన్యం చేతికొచ్చే సమయంలో కొనుగోళ్లలో గట్టి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. సిఎం రేవంత్ రెడ్డికి రైతుల పట్ల ఉన్న ప్రేమ, వ్యవసాయం పట్ల ఉన్న అవగాహన వల్ల తెలంగాణ రైతాంగానికి మంచిరోజులు రానున్నాయి. అప్పుడే తెలంగాణ వ్యవసాయ విధానం దేశానికి ఆదర్శంగా మారుతుంది. ఇప్పటికే రైతులకోసం పలు కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వం రైతు పండించిన పంటకు మద్దతు ధర దక్కేందుకు వీలుగా వ్యవసాయ విధానాన్ని రూపొందించి ముందుకు సాగాలి. వ్యవసాయంలో లాభాలు రావాలంటే ప్రధానంగా కరెంట్, నీళ్ళు, రైతుకు దన్నుగా నిలువడం, వారిలో మేమున్నామనే ధైర్యాన్ని వ్వడం అవసరం. ఇటీవల ధాన్యం కొనుగోళ్లు జరగడం లేదని కొన్ని చోట్ల ఆందోళనలు కూడా జరిగాయి. దేశానికే అన్నం పెట్టే స్థితికి తెలంగాణ చేరిందన్న ప్రచారం కన్నా..రైతులు ఆర్థికంగా నిలదొక్కుకున్నారన్న పరిస్థితి రావాలి. పండించిన పంటలకు ప్రభుత్వమే జవాబుదారీగా ఉంటే మరీ మంచిది. అందరూ ఒకే పంట వేయడంతో డిమాండ్ లేక పంటకు సరైన ధర రాదు. రైతు తన భూమిలో వివిధ రకాల పంటలు వేసినట్లయితే డిమాండ్ పెరిగి ధరకూడా ఎక్కువ వస్తుందని ప్రభుత్వం వాదిస్తోంది. పంటమార్పిడి నియంత్రిత పద్ధతిలో పంటలు సాగుచేసేందుకు పటిష్ఠ ప్రణాళిక రూపొందించాలి. రైతుకు అండగా రాష్ట్రస్థాయి వరకు అనేక రకాలుగా రైతులకు భరోసా ఇచ్చేలా కార్యక్రమాలు చేపట్టాలి.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# కూతురు కోసం లండన్ బయలేదరిన రూపానీ

- అంతలోనే విమాన ప్రమాదంలో మృత్యువాత
- ఘటనపై సర్వత్రా దిగ్భ్రాంతి

**గాంధీనగర్,జూన్12(పద్మక్రాంతి):**



అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి లండన్ బయలుదేరిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో మొత్తం 242 మంది మరణించారు. ఈ జాబితాలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్ పౌరులు, 7 పోర్చుగీస్, ఒకరు కెనడియన్, 12 మంది విమాన సిబ్బంది ఉన్నారు. ఈ విమాన ప్రమాదంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపాని సైతం మరణించారు. మరోవైపు 50 మృతదేహాలను విమాన శకలాల నుంచి వెలికి తీశారు. సహాయక చర్యలు కొనసాగుతోన్నాయి. ఎయిర్ పోర్ట్ నుంచి బయలుదేరే అన్ని విమానాలను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు ఎయిర్ పోర్టు అధికారులు ప్రకటించారు.

ఇంకోవైపు ఈ విమానంలో ప్రయాణిస్తున్న గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ మరణించారు. ఆయన కుమార్తె లండన్‌లో నివసిస్తుంది. ఈ నేపథ్యలంలో ఆమె వద్దకు వెళ్లేందుకు ఆయన లండన్ ప్రయాణ మయ్యారు. ఇక ఆయన భార్య అంజలి రూపానీ లండన్‌లో ఉన్నారు. ఆమెను తీసుకు వచ్చేందుకు ఆయన లండన్ పయనమైనట్లు- విజయ్ రూపానీ కుటుంబ సభ్యులు వివరించారు. ఈ విమానంలో ఆయన పేరుతో ఒక టికెట్ తొలుత నెట్టింట వై-రల్‌గా మారింది. అందులో బోర్డింగ్ సమయం మధ్యాహ్నం 12.10 గంటలుగా ఉంది. ఆయన విమానం ఎక్కినట్లు నిర్ధరించే ప్యాసింజర్ జాబితాలోనూ రూపానీ పేరు ఉంది. లండన్‌లో ఉంటున్న తన కుమార్తెను చూసేందుకు విజయ్ రూపానీ ఈ విమానంలో ప్రయాణానికి బుక్ చేసుకున్నట్లు- స్థానిక మీడియాలో కథనాలు వస్తున్నాయి. అయితే, ఆయన పరిస్థితి ఎలా ఉన్నది మాత్రం ఇంకా తెలియరాలేదు. భాజపాకు చెందిన విజయ్ రామ్‌నిక్ లాల్‌భాయ్ రూపానీ 2016 నుంచి 2021 వరకు రెండు సార్లు గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కాగా.. చిన్న కుమారుడు పూజిత్ ఓ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ-171 విమానం కాసేపటికే కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమ-యంలో అందులో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# ఎంతో ప్రయాణ చరిత్ర డ్రీమ్‌లైనర్ సొంతం



- సుదూర ప్రయాణాలకు వెళ్లిన అనుభవం

**అహ్మదాబాద్,జూన్12(పద్మక్రాంతి):**

అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్తున్న ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 డ్రీమ్ లైనర్ విమానం కుప్పకూలింది. అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి టేకాఫ్ అయిన నిమిషాల్లోనే ప్రమాదం జరిగింది. ప్రమాదం సమయంలో ప్రయాణికులు, సహాయక సిబ్బందితో కలిపి విమానంలో 242 మంది ఉన్నారు. విమానం కూలిన వెంటనే మంటల్లో చిక్కుకుంది. ప్రమాదానికి సంబంధించిన విజువల్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అయితే, ఇప్పుడు డ్రీమ్ లైనర్ విమానం ప్రత్యేకతల గురించి చర్చ నడుస్తోంది. ఇదిలా ఉంటే, బోయింగ్ డ్రీమ్ లైనర్ విమానాన్ని 2011లో ప్రవేశ పెట్టింది. బోయింగ్ సుదూర ప్రాంతాలకు ప్రయాణించే పాత విమానాల స్థానంలో బోయింగ్ డ్రీమ్ లైనర్‌ని తీసుకువచ్చింది. ఇది పెద్ద ఎలక్ట్రానిక్ డిమ్మబుల్ విండోలు, మెరుగైన ఏరోడైనమిక్స్ కోసం రేక్డ్ వింగ్‌టిప్స్ వంటి ఫీచర్లను కలిగి ఉంది. విమానంలో ఫ్రేమ్‌లో సగం కార్బన్ ఫైబర్‌రీన్ఫోర్స్డ్ పాలిమర్ నిర్మాణాన్ని కలిగి ఉంది. దీంతో బరువు తక్కువగా ఉండటంతో పాటు-, ఇంధన వినియోగం తక్కువగా ఉంటుంది. అందుకే అంతర్జాతీయంగా పలు విమానయాన సంస్థలు ఇంధన వినియోగం కోసం ఈ డ్రీమ్ లైనర్‌లను తమ ఫ్లీట్ లో చేర్చుకుంటు-న్నాయి. విమానంలో మొత్తం 300 మంది ప్రయాణికులు కూర్చునే సామర్థ్యం ఉంది. 2-క్లాస్ కాన్ఫిగరేషన్ కలిగి ఉంటుంది. 787-7 డ్రీమ్ లైనర్ ఒకేసారి 13,530 కి.మీ ప్రయాణించగలదు. అందుకునే దీనిని సుదూర ప్రాంతాల ప్రయాణాలకు వినియోగిస్తుంటారు. ఇంధన సామర్థ్యానికి ప్రసిద్ధి చెందిన 787-8 డ్రీమ్ లైనర్ రెండు ఇంజన్లను కలిగి ఉంటుంది. ఎయిర్ ఇండియా కాకుండా అమెరికన్ ఎయిర్‌లైన్స్, బ్రిటిష్ ఎయిర్‌వేస్, జపాన్ ఎయిర్‌లైన్స్, ఖతార్ ఎయిర్‌వేస్ మరియు యునై-టె-డ్ ఎయిర్‌లైన్స్ వంటి ప్రధాన అంతర్జాతీయ క్యారియర్‌లు ఈ విమానాన్ని కలిగి ఉన్నాయి. 14 సంవత్సరాలలో 787 డ్రీమ్‌లైనర్ ఒక బిలియన్ కంటే ఎక్కువ మంది ప్రయాణికుల గమ్యస్థానాలకు చేర్చింది. విమానయాన చరిత్రలో ఏ ఇతర వైడ్ బాడీ జెట్ కూడా ఈ ఘనత సాధించలేదు. దీని డిజైన్, ఇంధన సామర్థం విమానయాన సంస్థలకు లాభాలు తెచ్చిపెట్టింది. తేలి-కై-న దీని నిర్మాణం కారణంగా, ఇది పాత విమానాల కన్నా 25 శాతం తక్కువ ఇంధనాన్ని ఉపయోగించుకుంటు-ంది. డీమ్ లైనర్ ఫ్యామిలీలో 2000 కంటే ఎక్కువ ఆర్డర్స్ వస్తే, దీనిలో 26 శాతం 787-8 వేరియంట్ విమానాలు ఉన్నాయి.జనవరి 2023 నాటికి 386 యూనిట్లు-డెలివరీ చేయబడ్డాయి.

# చంద్రబాబు తో టాలీవుడ్ ప్రముఖుల భేటీ

## 15న కలిసేందుకు అపాయింట్‌మెంట్




**అమరావతి,జూన్12(పద్మక్రాంతి):**

టాలీవుడ్‌లో ఆసక్తిపరిణామాలు చోటు చేసుకోబోతున్నాయి. ఆంధ్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావొచ్చింది. ఈ కాలంలో టాలీవుడ్ ప్రముఖులు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలవకపోవడం పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అసహనం వ్యక్తం చేశారు. తన అసహనాన్ని బహిర్గతం చేశారు. పవన్ చేసిన వ్యాఖ్యలపై టాలీవుడ్ ప్రముఖులు స్పందించారు. ప్రముఖ నిర్మాతలు అల్లు అరవింద్, దిల్ రాజు వంటి వారు పవన్ సూచనలను సానుకూలంగా తీసుకున్నారు. దిల్ రాజు అయితే, 'పవన్ గారు నాకు అన్నలాంటివారు. ఆయన చెప్పినదాన్ని పరిశీలించకుండా ఉండలేం' అని పేర్కొన్నారు. దీంతో టాలీవుడ్ ప్రముఖులు కలిసి ఏపీ సీఎం చంద్రబాబును కలవాలన్న నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 15వ తేదీన ఉండవల్లిలో చంద్రబాబును కలిసేందుకు అప్పాయింట్ మెంట్ కోరారు. ఆ రోజు సాయంత్రం 4 గంటలకు అప్పాయింట్ మెంట్ కోరినట్టు- సమాచారం. దాదాపు 30 మంది వరకు సినీ రంగ ప్రముఖులు ఏపీ సీఎంను కలవనున్నట్లు- తెలుస్తోంది. అల్లు అరవింద్, దిల్ రాజు పరిశ్రమ నుంచి పెద్దలుగా తమ సమస్యలను చంద్రబాబుకు వివరించనున్నారు. చంద్రబాబును కలిసే పక్రియకు పవన్ కళ్యాణ్ సారధ్యం వహించనున్నట్లు- సమాచారం. ఈ భేటీలో ప్రధానంగా సినిమా నిర్మాణం, ప్రదర్శనకు సంబంధించిన విధానాలు, పన్నుల అంశాలు, బెనిఫిట్ షోలు, టికెట్ ధరల నియంత్రణ వంటి కీలక అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. కాగా, పవన్ నటించిన హరిహర వీరమల్లు సినిమా విడుదల సందర్భంగా థియేటర్లపై తీసుకున్న కొన్ని నిర్ణయాలు పవన్ కళ్యాణ్‌కి నచ్చకపోవడంతో, సినీ రంగంపై నేరుగా వ్యాఖ్యలు చేశారు. అయితే ఆ సమయంలో అల్లు అరవింద్, దిల్ రాజు వంటి నిర్మాతలు స్పందిస్తూ పవన్ కళ్యాణ్ సినిమాని ఆపే దమ్ము ఎవరికి ఉందని కామెంట్ చేశారు. ఏది ఏమైన ఇప్పుడు టాలీవుడ్ ప్రముఖులు చంద్రబాబుతో భేటి కానుండడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# ఢిల్లీని ఠారెత్తిస్తున్న ఎండలు

## 52 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వెల్లడి

దేశంలోకి రుతుపవనాలు ప్రవేశించి చాలా రోజులైంది. అలాగే జూన్ మాసం కూడా సగం రోజులైపోతుంది. కానీ ఉష్ణోగ్రతల్లో మాత్రం మార్పు రాలేదు. కొన్ని రాష్ట్రాల్లో వర్షాలు దంచికొడుతుంటే.. ఇంకొన్ని రాష్ట్రాల్లో ఎండలు ఠారెత్తి-స్తున్నాయి. తీవ్ర వడగాలులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా దేశ రాజధాని ఢిల్లీలో భానుడు భగభగ మండిపోతున్నాడు. ఢిల్లీలో ప్రస్తుతం 52 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దీంతో ఢిల్లీ, పంజాబ్‌లో కేంద్ర వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. పగలు ఎండలు ఎక్కువగా ఉంటాయని.. సాయంత్రం మాత్రం ఉపశమనం లభించొచ్చని ఐఎండీ తెలిపింది. అంతేకాకుండా సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుందని పేర్కొంది.

వేడిగాలులతో జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లే అవకాశం ఉందని పేర్కొంది. చిన్న పిల్లలు, వృద్ధులు పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. అత్యవసర పరిస్థితులైతే తప్ప బయటకు వెళ్లొద్దని హెచ్చరించింది. ఉత్తరాది రాష్ట్రాల్లో ఎండలు మండిపోతుంటే.. దక్షిణాది రాష్ట్రాల్లో మాత్రం భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. రుతుపవనాలు చురుకుగా ఉన్నాయని ఐఎండీ అంచనా వేసింది. ఈ వారంలో ఆయా రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురు-స్తాయని తెలిపింది. జూన్ 20 నాటికి హిమాచల్ ప్రదేశ్‌కు, జూన్ 27 నాటికి పంజాబ్‌కు రుతుపవనాలు చేరుకుంటాయని అంచనా వేసింది. ఇక ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున మధ్యాహ్నం సమయంలో ప్రజలు ఇంటి లోపలే ఉండాలని, కఠినమైన కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, నీరు ఎక్కువగా తాగాలని, తలతిరగడం, అలసట, గుండె కొట్టుకోవడం వంటి వడదెబ్బ లక్షణాల కోసం జాగ్రత్తగా ఉండాలని ఆరోగ్య అధికారులు ప్రజలను కోరారు.

# కేబినేట్‌లో గొల్లకుర్మలకు ప్రాతినిధ్యం ఇవ్వాల్సిందే

- ఆలేరు ఎమ్మెల్యే విప్ బీర్ల ఐలయ్య డిమాండ్

**హైదరాబాద్,జూన్12(పద్మక్రాంతి):**

తెలంగాణలో గొల్లలు, కుర్మలు వేరని దుష్ప్రచారం చేశారని.. కానీ గొల్లలు, కుర్మలు ఒక్కటే అని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. గొల్ల, కుర్మల తరుపున తాను ఒక్కడినే ఎమ్మెల్యేగా ఉన్నానని గుర్తు చేశారు. గొల్ల, కుర్మలు లేకుండా ఇప్పటి వరకు కేబినెట్ లేదని.. ఈసారి కూడా మంత్రి వర్గంలో గొల్ల, కుర్మలకు చాన్స్ ఇవ్వాలని కోరారు. ఈ విషయంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కూడా కలుస్తాం అని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు. గురువారం పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌ని కలిసి గొల్ల, కుర్మలకు పార్టీలో, మంత్రి వర్గంలో అవకాశం కల్పించాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కోరారు. గొల్ల, కుర్మలకు మంత్రి వర్గంలో, పార్టీ పదవులలో అవకాశం ఇవ్వాలి. గొల్ల, కుర్మలకు ఒక మంత్రి పదవి, ఒక అడ్వైజర్, ఒక ఎమ్మెల్సీ, ఐదు నామినే-టె-డ్ కార్పొరేషన్లు, ఐదు కమిషన్ సభ్యులు, ఒక వర్కింగ్‌ప్రెసిడెంట్, మూడు వైస్ ప్రెసిడెంట్లు-, ఎనమిది ప్రధాన కార్యదర్శులు, ఐదు డీసీసీలు ఇవ్వాలి. తెలంగాణలో గొల్ల, కుర్మలు 28 లక్షలు ఉన్నారు. ఇందులో గొల్లలు 6 లక్షలు, కుర్మలు 22 లక్షలు ఉన్నారు. గొల్లలు, కుర్మలు వేరని దుష్ప్రచారం చేశారు. కానీ గొల్లలు, కుర్మలు ఒక్కటే. గొల్ల, కుర్మల తరపున నేను ఒక్కడినే ఎమ్మెల్యేగా ఉన్నా. గొల్ల, కుర్మలు లేకుండా ఇప్పటి వరకు కేబినెట్ లేదు. ఈసారి కూడా మంత్రి వర్గంలో గొల్ల, కుర్మలకు చాన్స్ ఇవ్వాలి' అని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కోరారు. మాకు జనాభా ప్రకారం అవకాశాలు ఇవ్వాలని పీసీసీ అధ్యక్షుడికి విజ్ఞప్తి చేశాం. సీఎం రేవంత్ రెడ్డిని కూడా కలుస్తాం. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో బీసీలకు న్యాయం జరుగుతుంది కానీ.. గొల్ల, కుర్మలకు కూడా అవకాశాలు ఇవ్వాలి. మా గొల్ల, కుర్మలకు న్యాయం చేస్తామని ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబుకు హామీ ఇచ్చారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ దేశానికి రోల్ మోడల్ అయింది. విద్యా, రాజకీయ, ఉపాధి అవకాశాలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదే' అని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పేర్కొన్నారు.

# డ్రీమ్‌లైనర్ విమానాల భద్రతపై అనుమానాలు

## ఉత్పత్తి..నాణ్యతలపై పలు సందేహాలు

**అహ్మదాబాద్,జూన్12(పద్మక్రాంతి):**


గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోని ఎయిర్ ఇండిమా విమానం ప్రమాదానికి గురైంది. లండన్‌లోని గాట్విక్‌కు వెళ్తున్న ఎయిర్ ఇండియాకు చెందిన ఏఐ-171 కుప్పకూలింది. ఇది బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం. టేకాఫ్ అయిన కొద్ది సమయంలోనే అదుపు తప్పింది. విమానంలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ప్రమాదం తర్వాత సంఘటనా స్థలానికి చేరుకొని, సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం నేపథ్యంలో బోయింగ్ 787-8 డ్రీమ్ లైనర్ విమానాల భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. గతంలోనూ ఈ విమానాలు వివాదాల్లో కూరుకుపోయాయి. ఉత్పత్తి పక్రియ.. నాణ్యతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గతంలో ఫ్యూజ్‌లేజ్ షిమ్మింగ్, స్కిన్ సర్ఫేసింగ్ సమస్యలపై పలువురు ఇంజినీర్లు ఆరోపణలు వ్యక్తం చేశారు. బోయింగ్ అక్రమాలకు పాల్పడు తోందంటూనే,.. విమానాల తయారీలో షార్ట్‌కట్స్ వైఫల్యాలపై హెచ్చరికలు జారీ చేశారు. ఈ క్రమంలో 2020లో అనేక బోయింగ్ 787 విమానాలను ఫ్యూజ్‌లేజ్ షిమ్మింగ్ స్కిన్ సర్ఫేసింగ్ సహా నాణ్యత నియంత్రణల సమస్యల కారణంగా గ్రౌండింగ్ చేశారు. బోయింగ్ ఇంజినీర్ సామ్ సలేహ్‌పూర్ 787, 777 రెండింటిలోనూ తయారీ షార్ట్‌కట్స్, తయారీ వైఫల్యాలపై హెచ్చరికలు చేశారు. ఆయా సమస్యలు విమానాల వయసు పెరిగే కొద్ది ప్రమాదాల బారినపడే అవకాశాలుంటాయని హెచ్చరించారు. విజిల్‌బ్లోయర్ వాదనలపై ఎఫ్ఏఏ సైతం దర్యాప్తు చేశారు. 787 నిర్మాణాన్ని ప్రభావితం చేసే ఏరోస్పేస్ -గ్రేడ్ -టైటానియం మిశ్రమం బదులుగా స్టాండర్డ్ -టైటానియం తదితన పదార్థాలను వినియోగిస్తున్నట్లు- ఎఫ్ఏఏ గుర్తించింది. 787 డ్రీమ్‌లైనర్ ఉత్పత్తిలో బోయింగ్ అనేక సమస్యలను ఎదుర్కొంది. ప్రధాన సమస్యల్లో ఒకటి దాని సరఫరా గొలుసు, ఉత్పత్తి పక్రియలో జాప్యం. అలాగే, బోయింగ్ విమానం ఈ మోడల్‌లోని భాగాలకు నాణ్యత నియంత్రణ లేదని తేలింది. దాంతో భద్రతా సమస్యలను లేవనెత్తింది. భద్రతా సమస్యల కారణంగా, విమానం భద్రత, నాణ్యతను ప్రశ్నించిన నియంత్రణ సంస్థల నుంచి బోయింగ్ దర్యాప్తులను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ వివాదాలు బోయింగ్‌కు ఆర్థిక నష్టాలను తీసుకువచ్చాయి.

# ప్రమాదాలకు పక్షులు కూడా కారణం

## అహ్మదాబాద్ ప్రమాదంపై దర్యాప్తులో తేలాల్సిందే

**అహ్మదాబాద్,జూన్12(పద్మక్రాంతి):**

విమాన ప్రమాదాలకుసాంకేతిక వైఫల్యాలకు తోడు అప్పుడప్పుడూ పక్షులు కూడా కొన్ని సందర్భాల్లో ప్రమాదకరంగా మారుతున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. తాజాగా అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాదంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. స్పష్టమైన కారణం తెలియనప్పటికీ.. పక్షులు ఢీకొట్టడం వల్ల విమానం నిర్దిష్ట వేగాన్ని అందుకోలేకపోయి ఉండవచ్చని నిపుణులు అనుమానిస్తున్నారు. దీని వల్ల ప్రమాదం సంభవించే అవకాశాలను తోసిపుచ్చలేమని చెబుతున్నారు. ఘటనను బట్టి చూస్తే అనేక పక్షులు ఢీకొట్టడంతో విమానం రెండు ఇంజిన్లు శక్తికి కోల్పోయి ఉండొచ్చని ప్రాథమికంగా కనిపిస్తోంది. టేకాఫ్ సరిగా కాలేదు. పైకి వెళ్లాల్సిన విమానం ఒక్కసారిగా కిందకు దిగినట్లు ఫుటేజీలో కనిపించింది. పైలట్ వెంటనే మేడే కాల్ ఇచ్చారు. ఇంజిన్ శక్తి కోల్పోవడం లేదా విమానం పైకి ఎగరలేకపోయిన సందర్భంలోనే ఇలా జరుగుతుంది. ఏదేమైనా కచ్చితమైన కారణం మాత్రం దర్యాప్తులోనే తేలుతుందని పేర్కొన్నారు. ప్రమాదానికి గురైన విమానం 11 ఏళ్ల కొత్తదన, అందుకే ప్రమాదానికి సాంకేతిక సమస్య కారణం కాకపోయి ఉండవచ్చని విమానయాన నిపుణులు పేర్కొన్నారు. ఎయిర్‌పోర్టు పక్కనే నివాస స్థలం కావడం, ఆ ప్రాంతంలో పక్షులు ఉండే అవకాశం ఉందన్నారు. అయితే, ప్రమాదానికి ఇది కూడా ఓ కారణం అయి ఉండే అవకాశం ఉ



న్నప్పటికీ.. అసలు వాస్తవాలన్నీ దర్యాప్తులోనే బయటపడతాయని అన్నారు. అంతర్జాతీయ పౌరవిమానయాన సంస్థ ప్రకారం విమానాలను పక్షి ఢీకొట్టే ఘటనల్లో 92శాతం అంతగా ప్రమాదం లేదని లేనప్పటికీ.. మిగతా 8శాతం మాత్రం తీవ్ర ముప్పుగా పరిణమిస్తున్నట్లు- అంచనా. ముఖ్యంగా ఇంజిన్‌లోకి పక్షులు కూరుకుపోయిన సందర్భాల్లో పరిస్థితులు అత్యంత భయంకరంగా ఉంటున్నాయి. మరికొన్ని పరిస్థితుల్లో పక్షులు లేదా రాబందుల వల్ల విమానాలు అత్యవసర ల్యాండింగ్‌లకు దారితీస్తున్నాయి. ఫ్లైట్ రాడార్24 డేటా ప్రకారం.. ప్రమాదానికి ముందు విమానం కేవలం 625 అడుగుల ఎత్తువరకే వెళ్లినట్లు- తెలుస్తోంది. అయితే, సుదూర ప్రయాణానికి వెళ్లే ఆ విమానంలో ఇంధనం కూడా భారీగానే ఉంటుంది. ప్రమాదానికి ముందు విమాన దృశ్యాలను చూస్తుంటే.. ఎత్తుకు వెళ్లేందుకు బదులుగా విమానం వేగంగా నేల వైపు దూసుకెళ్లింది. ఇలా భారీ పరిమాణం, బరువు ఉన్న విమానం ఆ ఎత్తులో సిగ్నల్ కోల్పోవడం అత్యంత ప్రమాదకరమేనని నిపుణులు చెబుతున్నారు.

# చిత్రపరిశ్రమలో మరో విషాదం

## నిర్మాత కె. మహేంద్ర మృతి

**గుంటూరు,జూన్12(పద్మక్రాంతి):**

ప్రముఖ దర్శకుడు ఏఎస్ రవి కుమార్ మృతిని మరిచిపోకముందే టాలీవుడ్ ఇండస్ట్రీలో మరో విషాదం చోటుచేసుకుంది. తెలుగు చిత్ర పరిశ్రమలో సీనియర్ నిర్మాతగా, ఏఏ ఆర్ట్స్ అధినేతగా పేరు గాంచిన కె. మహేంద్ర (79) బుధవారం అర్ధరాత్రి కన్నుమూయడంతో ఇండస్ట్రీలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గుంటూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూసినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. కె. మహేంద్ర మరణవార్తతో పలువురు సినీ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. కే మహేంద్ర పూర్తి పేరు కావూరి మహేంద్ర కాగా, ఆయన స్వస్థలం గుంటూరు. ఫిబ్రవరి 4, 1946లో జన్మించారు. దర్శకుడు కావాలని అనుకున్నారు. సీనియర్ దర్శకులు కే ప్రత్యగాత్మ, కే హేమాంభరధర రావు దగ్గర దర్శకత్వ శాఖలో పని చేశారు. ప్రొడక్షన్ కంట్రోలర్ కింద పలు చిత్రాలకు ఆయన సేవలు అందించారు. 'ప్రేమించి పెళ్లి చేసుకో (1977) చిత్రం సినిమాతో నిర్మాతగా మారారు. ఆ తర్వాత 'ఏది పుణ్యం? ఏది పాపం?', 'ఆరని మంటలు', 'తోడు దొంగలు', 'బందిపోటు- రుద్రమ్మ', 'ఎదురలేని మొనగాడు', 'ఢాకూరాణి', ప్రచండ భైరవి', 'కనకదుర్గ వ్రత మహాత్మ్యం' తదితర చిత్రాలు మహేంద్ర నిర్మించారు. శ్రీహరిని హీరోగా పరిచయం చేస్తూ 'పోలీస్' చిత్రం నిర్మించిన ఆయన మళ్లీ శ్రీహరితోనే 'దేవా' సినిమాను నిర్మించారు. మహేంద్రకు ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. ఆయన కుమార్తెను మాదాల రవి వివాహం చేసుకున్నారు. కొద్దికాలం క్రితమే మహేంద్ర తనయుడు జీతు మరణించాడు. కాజల్ అగర్వాల్ తెలుగు తెరకు పరిచయమైన నందమూరి కళ్యాణ్ రామ్ - దర్శకుడు తేజల 'లక్ష్మీ కళ్యాణం' నిర్మించింది మహేంద్రనే. యాంగ్రీ స్టార్ రాజశేఖర్ హీరోగా 'అర్జున్', ఊహ నటించిన 'ప్రేమ లేని పుట్టిల్లు', కరోనాకు ముందు పోసాని కృష్ణమురళి నటించిన 'దేశముదుర్లు' సినిమాలు కూడా మహేంద్ర కూడా ఈయన నిర్మాణంలో రూపొందినవే.. రాజశేఖర్ నటించిన 'అర్జునా' సినిమా ఇంకా విడుదల కాలేదు. అయితే కుమారుడి మరణం మహేంద్రను మానసికంగా కుంగదీసిందని సన్నిహితుల సమాచారం.

శుక్రవారం, జూన్ 13, 2025
RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి)
తెలుగు దినపత్రిక

## గులాబీ పూలతో..ప్రభుత్వ బడికి స్వాగతం




పాపన్నపేట, జూన్. 12 (పద్మక్రాంతి)

పాపన్నపేట మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు గురువారం పున:ప్రారంభ మాయ్యాయి.స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరి కొత్తగా ఉపాధ్యాయుల బృందం విద్యార్థులకు గులాబీ పూలతో స్వాగతం పలికారు.అనంతరం పాఠ్య పుస్తకాలు,రాత పుస్తకాలు వారికి అందజేశారు.ఈసందర్బంగా ప్రధానోపాధ్యాయులు,మహేశ్వర్,ఉపాధ్యాయులు నర్సింలు,నాగరాజు,అంజాగౌడ్,తదితరులు ఉన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు

# దరఖాస్తుల ఆహ్వానం

### సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నీల

సూర్యాపేట జిల్లా, జూన్ 12 (పద్మక్రాంతి ప్రతినిధి):




సూర్యాపేట సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం చదివే విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నీల తెలిపారు. గురువారం మండలంలోని బాలెంల సమీపంలోని అరవిందాక్ష ఇంజనీరింగ్ కళాశాల భవనంలోని మహిళా డిగ్రీ కళాశాలలో విలేకరులతో ఆమె మాట్లాడారు. ఇంటర్మీడియట్ లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినిలు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థినిల తల్లిదండ్రులకు వార్షిక ఆదాయం రూ. 1.50లక్షలు, పట్టణ ప్రాంత విద్యార్థిలకు వార్షిక ఆదాయం రూ. 2లక్షలు మించరాదని కోరారు. తమ కళాశాలలో బిఎ (హెచ్ ఈ పి), బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్, బీకాం జనరల్, ఎంపీసీ, ఎంఎస్ డి ఎస్, బి జెడ్ సి, ఎం జెడ్ సి కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. అడ్మిషన్ కోసం వచ్చే విద్యార్థినిలు తమ వెంట ఎస్ ఎస్ సి, ఇంటర్ మెమో, టిసి, బోనఫైడ్ సర్టిఫికెట్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, పాస్ ఫొటోస్ సైజ్ ఫోటోలు 5 లను తీసుకురావాలని, పూర్తి వివరాల కోసం 7995010681, 9398316225లను సంప్రదించాలని కోరారు.

## ప్రభుత్వం అందించే విద్యా సదుపాయాలను విద్యార్థులు వినియోగించుకోవాలి: కలెక్టర్ ఇలా త్రిపాఠి.



గుర్రంపోడు:జూన్ 12(పద్మక్రాంతి ప్రతినిధి)

ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల నుండి కస్తూర్బా గాంధీ విద్యాలయాలకు వచ్చే విద్యార్థులు ప్రభుత్వం అందజేస్తున్న విద్యాపరమైన సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.వేసవి సెలవుల తర్వాత పాఠశాల పునః ప్రారంభం సందర్భంగా గురువారం కలెక్టర్ ఇలా త్రిపాఠి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని సందర్శించి ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్య,పౌష్టికాహారం అందించడంలో సిబ్బంది అందరూ బాధ్యతాయుతంగా బాలికల విద్యా సాధికారతకు,ఉన్నత విద్యాభ్యాసానికి ముఖ్యపాత్ర వహించాలని ఆదేశించారు.విద్యార్థులు బాగా చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. విద్యార్థినులను భుజం తట్టి ప్రోత్సహించి వారికి మిఠాయిలు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మంజుల, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ విజయశ్రీ,సెక్రటరీ నాగరాజు,మాజీ ప్రతినిధులు, అధికారులు,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టిజిఐఐసి చైర్ పర్సన్ ఆధ్వర్యంలో తోపాజికి ఘనంగా సన్మానం



పద్మక్రాంతి, జూన్ 12, ( సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ):

టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సంగారెడ్డి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోపాజి అనంత కిషన్ నియమితులైనారు. ఈ సందర్భంగా టిజిఐఐసి చైర్ పర్సన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నిర్మల జయప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తోపాజి అభిమానులు ఆయనను ఘనంగా సన్మానించారు. సంగారెడ్డి జిల్లా కేంద్రం ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో ఈ కార్యక్రమం జరిగింది. పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తరలివచ్చి తోపాజిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చేర్యాల ఆంజనేయులు, జార్జి, కూన సంతోష్, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అవరోధించాలి

## రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

పద్మక్రాంతి,జూన్ 12 (రాజేంద్రనగర్ ప్రతినిధి):

విద్యార్థులు బాగా కష్టపడి చదివి ఉన్నత శిఖరాల్ని అవరోధించి,పాఠశాలకు, రాష్ట్రానికి, ఈ దేశానికి మంచి పేరు తీసుకురావాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. గురువారం బడిబాట కార్యక్రమం లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శివరాంపల్లి లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాల, నోట్ బుక్స్ మరియు యూనిఫామ్ పంపిణి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టి ప్రకాష్ గౌడ్ హాజరై పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, 2 జతల యూనిఫామ్స్, మధ్యాహ్నన్న భోజనం అందిస్తున్నది అని వీటిని సద్వినియోగం చేసుకొని కష్టపడి చదవాలని తెలిపారు. శివరాం పల్లి పాఠశాలలో చదివిన చాలా మంది విద్యార్థులు వివిధ రంగాలలో ఉన్నత మైన స్థానాలలో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న అన్ని పథకాలు సద్వినియోగం చేసుకొని బాగా కష్టపడి చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో శివరాంపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్ నాయక్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సునీత, గ్రామ పెద్దలు ప్రభాకర్ రెడ్డి, శంకర్,ఇంద్ర పాల్ రెడ్డి, కీర్తి రామకృష్ణ, ఉపాధ్యాయులు, సుదర్శన్, వెంకటయ్య,జనార్దన్ చారి, సరళమ్మ, రూపాదేవి, ఉదయ లక్ష్మి,సుధాకర్, అంజయ్య, నర్సింహా



చారి, రాజమహేందర్ రెడ్డి,మొగులయ్య కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేయించాలి.





- మహేశ్వరం సిడిపిఓ శాంతిశ్రీ.

మహేశ్వరం, జూన్ 12,(పద్మక్రాంతి ప్రతినిధి):

అంగన్వాడీ కేంద్రాల్లో చదువుతో పాటు ఆటలు, సంస్కారం పిల్లలకు నేర్పించబడుతుందని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మహేశ్వరం సిడిపిఓ శాంతి శ్రీ తెలిపారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మహేశ్వరం ఆధ్వర్యంలో సిరిగిరిపురం అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట, అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా 2025 - 26 విద్యా సంవత్సరానికి అంగన్వాడి కేంద్రానికి పిల్లలను ఆహ్వానించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి సిడిపిఓ శాంతిశ్రీ మాట్లాడుతూ ...గ్రామంలోని పెద్దలకు, తల్లులకు అంగన్వాడి కేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్య గురించి వివరించారు. పిల్లలో కలిగే వివిధ రకాల ప్రయోజనాలు, ప్రీ స్కూల్ కు సంబంధించిన రోజువారి టైం టేబుల్, సెలబస్, కార్నర్స్ (రీడింగ్ కార్నర్, బ్లాక్స్, ఫజిల్ కార్నర్, టాయి కార్నర్, ఆర్ట్ (క్రాఫ్ట్) అసెస్మెంట్ కార్డ్, ప్రీ స్కూల్ కిట్ గురించి తల్లిదండ్రులకు వివరించారు. శారీరక అభివృద్ధిలో భాగంగా ముని వేళ్ళ మీద నడవగలగడం, నిలువు అడ్డం వంకర గీతాలు గీయటం. సామాజిక అభివృద్ధిలో తన పనులు తాను చేసుకోవటం, తప్పు ఒప్పులను అర్థం చేసుకోవటం ఉంటుందన్నారు. మేధో వికాసంలో నిన్న, నేడు, రేపులను అర్థం చేసుకోవటం, మునగటం, తేలటం, కరగటం, కరగక పోవటం గురుంచి తెలుసుకోవటం నేర్చుకుంటారన్నారు. భాషాభివృద్ధిలో శరీర భాగాలపై అవగాహన చిత్రాలను చూసి క్రమ పద్దతిలో చేయటం, బడికి సంసిద్దతలో పెద్ద, చిన్న, బరువు, తేలిక, అంకెలను అక్షరాలను జతచేయటం వేరు చేయటం గురుంచి తెలియజేయటం ఉంటుందన్నారు. పిల్లల తల్లి తండ్రులతో 3 సం,, రాలు నిండిన ప్రతి బాల బాలికలను అంగన్వాడి కేంద్రమునకు పంపించి, పూర్వ ప్రాథమిక విద్యా సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాముహిక అక్షరాభ్యాసం, కిచెన్ గార్డెన్ లో అంగన్వాడి కేంద్రానికి అవసరమైన ఆకుకూరలు, కూరగాయల విత్తనాలను వేశారు. మంత్రి సీతక్క ఆదేశానుసాల ప్రకారం అంగన్వాడి కేంద్రంలో ఎగ్ బిర్యాని పిల్లలకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో సుపర్వైసర్ విద్యావతి, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, ప్రధానోపాధ్యాయురాలు సరిత, అంగన్వాడి టీచర్లు మంజుల, ఆశ కవిత, విబికే పద్మ, తల్లులు, గ్రామ పెద్దలు గండికోట శ్రీను, దయ్యాల శ్రీను, ఇ. వెంకటేష్ గౌడ్, బి. నరసింహ, నవీన్, మల్లేష్, పాండు, రాఘవేందర్ పాల్గొన్నారు.

# అంగన్వాడి ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట





పద్మక్రాంతి, జూన్ 12(యాచారం):

మండల పరిధిలోని గన్ గల్ అంగన్వాడి సెంటర్ 1 లో ఐసిడిఎస్ ఇబ్రహీంపట్నం ప్రాజెక్ట్ సిడిపిఓ వినీత దేవి అధ్వర్యంలో గురువారం అమ్మమాట–అంగన్వాడీ బాట కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డి డబ్ల్యుఓ శ్రీలత హాజరయ్యారు. షెడ్యూల్ ప్రకారం కిచెన్ గార్డెన్, పోషణ్ వటిక ,డెవలప్మెంట్ తల్లులకు, పిల్లలకు ఆరోగ్య లక్ష్మి, ఫుడ్ లెర్నింగ్, కార్నర్స్ ఏరియా ను ఏర్పాటు చేశారు. చైల్డ్ ఫ్రెండ్లీ అంగన్వాడి కేంద్రాన్ని నిర్వహించడం జరిగింది. అనంతరం డిడబ్ల్యుఓ శ్రీలత మాట్లాడుతూ.. మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో ఎక్కువ సంఖ్యలో ఉండేటట్టు చూసుకోవాలి!ఐదు సంవత్సరాల పైబడిన పిల్లలను ప్రైమరీ స్కూల్లో జైన్ చేపియాలి. అంగన్వాడి సేవలు సద్వినియోగం చేసుకోవాలి అంటూ తల్లులకు వివరించారు.
సిడిపిఓ మాట్లాడుతూ.. సిలబస్ ప్రకారం ప్రీస్కూల్ నిర్వహించాలని ,బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుండి ఐదు సంవత్సరాల వరకు మేము సేవలు అందిస్తామని తలలకు వివరించారు. అనంతరం 5 ప్లస్, 3 ప్లేస్ పిల్లలకు సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది. చెట్లు నాటడం , విత్తనాలు, పాలకూర ,మెంతులు, ధన్యాలు చల్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ ఎంపీడీవో బాల శంకర్, ఏపీఎం సాంబశివుడు, గన్ గల్ హై స్కూల్ ,ప్రైమరీ స్కూల్ టీచర్స్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ శోభ, సూపర్వైజర్ అరుణ,అంగన్వాడీ టీచర్స్, అంగన్వాడి హెల్పర్స్, సీసీ జయంతి ఆశ వర్కర్లు, తల్లులు ,పిల్లలు పాల్గొన్నారు.

# దేవాదాయ భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు

- చెంగిచెర్లలో మంత్రి కొండ సురేఖ పర్యటన
- దేవాదాయ భూముల కబ్జాపై ఆరా తీసిన మంత్రి కొండ సురేఖ

మేడిపల్లి,పద్మక్రాంతి:



మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచర్లలో సర్వేనెంబర్ 33/8 నుండి 33/10 వరకు ఉన్న దేవాదాయ శాఖ భూములు కబ్జాకు గురైన నేపథ్యంలో వీటి పరిశీలన కోసం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ చెంగిచెర్లలో పర్యటించి దేవాదాయ శాఖ భూములను పరిశీలించారు.
ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్,టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్,పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,మాజీ కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు,పలువురు నాయకులు కొండ సురేఖను సన్మానించి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కొండ సురేఖ మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ కార్పొరేషన్ చెంగిచెర్ల రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 33/8 లో 10.35 ఎకరాలు,33/9 లో 13



ఎకరాలు,33/10 లో 6.23 ఎకరాల చొప్పున మొత్తం 3.28 ఎకరాల భూమిని 1968 లో టీఎల్పీ చారిటబుల్ ట్రస్ట్ కు భూ పట్టదారులైన తోటకూర ఎల్లయ్య యాదవ్ ఇతరులు రామయ్య చౌదరి ఇతరులకు రిజిస్ట్రేషన్ చేశారు. అనంతరం సీలింగ్ యాక్ట్ నిబంధనల మేరకు సదరు భూమిని 1976 సంవత్సరంలో దేవాదాయ శాఖకు అప్పగించారని తెలిపారు.దేవాదాయ శాఖ భూములు కబ్జాకు పాల్పడిందేవరైన సరే వదిలే ప్రసక్తే లేదని కబ్జా అయిన భూములను స్వాధీనం చేసుకొని కబ్జా దారులపై పీడీ యాక్ట్ పేడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు,దేవాలయ శాఖ అధికారులు, స్థానిక కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
తెలుగు దినపత్రిక

# బండ్లగూడ పాఠశాల దుస్థితిపై చలించిన మధుయాష్కీ గౌడ్.



- తనతో వచ్చిన వారితో అప్పటికప్పుడు సహాయం చేయించిన మధుయాష్కీ గౌడ్.
- పాఠశాలకు మరమ్మత్తులు ప్రారంభం.
- జిల్లా మంత్రి, కలెక్టర్ తో మాట్లాడి నూతన భవన నిర్మాణానికి చర్యలు చేపడతామని హామీ.

ఎల్బీనగర్, జూన్ 12,(పద్మక్రాంతి ప్రతినిధి):

కొంత మంది నాయకులు జనాల్లోకి వచ్చినప్పుడు పై పైన షో చేస్తుంటారు. ఇది చేస్తాం అది చేసామంటూ చెప్పి వెళ్తారు. కానీ అందుకు భిన్నంగా టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ వ్యవహరిస్తూ తనదైన శైలిని చాటుకున్నారు.

బుధవారం బండ్లగూడలోని ప్రభుత్వ పాఠశాలను మాజీ ఎంపీ. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు మధుయాష్కీ గౌడ్ సందర్శించారు. పాత గోడలు.. వర్షానికి కురిసే రేకుల షెడ్డు.. నేలపై ఎలుకలు చేసిన రంధ్రాలు చూసి ఆయన చలించిపోయారు. వెంటనే తన జేబులో నుంచి డబ్బులు తీశాడు. వచ్చింది ఫోటోలు దిగి షో చేయడానికి కాదు.. మీరు కూడా సహాయం చేయాలని ఆయన వెంట వచ్చిన నాయకులు, కార్యకర్తలు అందరికీ ఒక హితబోధ చేశారు. దీంతో తలా రూ.1000 సహాయం చేశారు. అందరి సహాయంతో పోగుపడిన డబ్బులతో.. ఆ పాఠశాల రేకుల షెడ్డు వర్షానికి



కురవకుండా చేయడంతో పాటు వెను వెంటనే మరమ్మత్తుల పనులు ప్రారంభింప చేశారు.

**దూర దృష్టితో ...**

మధు యాష్కీ పర్యటనలో భాగంగా నాగోల్ డివిజన్ బండ్లగూడ స్కూల్ ను బుధవారం పరిశీలించారు. 100 మంది విద్యార్థులు ఉన్న ఆ పాఠశాలను చూసి తక్షణం పై విధంగా స్పందించారు. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేసి ఆ పనులు అయ్యేంతవరకు విద్యార్థులు ఎలా ఉండగలరని ఆలోచించారు. తక్షణం సహాయం చేయడం ఒక నాయకుడి విధిగా భావించి పాఠశాల భవనానికి మరమ్మత్తులు ప్రారంభించారు. వెంటనే కుర్చీలు, టేబుల్స్ ను తాను పంపిస్తానని చెప్పారు. ప్రభుత్వం నుంచి నూతన పాఠశాల భవనం నిర్మాణంపై డీఈఓతో పాటు ఇతర ఉన్నతాధికాలతో మాట్లాడారు. పాఠశాల నిర్మించే కొంత మేర స్థలానికి సంబంధించి కోర్ట్ కేసు ఉన్నందున .. మిగతా స్థలంలో పాఠశాల నిర్మాణం చేపట్టేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా మంత్రి శ్రీధర్ బాబు, కలెక్టర్ తో మాట్లాడి పాఠశాల భవన నిర్మాణం చేయిసామని స్థానికులతో ఆయన పేర్కొన్నారు.

**రోడ్లను పరిశీలించిన మధుయాష్కి.**

బండ్లగూడ పాత గ్రామంలో అడ్డగోలుగా తోవ్వేసిన రోడ్లను పరిశీలించారు. జిహెచ్ఎంసి అధికారులతో ఫోన్లో మాట్లాడిన ఆయన.. తవ్వేసిన తర్వాత వెంటనే కొత్తగా రోడ్డు ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. వెంటనే రోడ్డు నిర్మించే చర్యలు ప్రారంభించాలని సూచించారు. బండ్లగూడలోని మహిళా భవనాన్ని సందర్శించారు. భవన ప్రాంగణంలోని స్థలంలో ఓపెన్ జిమ్ తో కూడిన పార్కును అభివృద్ధి చేయిస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాష్ గౌడ్, బండ్లగూడ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు చెరుకు భవాని శంకర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, బుద్ద సత్యనారాయణ, బీమిడి రామకృష్ణారెడ్డి, చెరుకు జంగయ్య గౌడ్, సహదేవ్ గౌడ్, పంగా గౌతం, తూర్పాటి జగదీష్, నూనెమూతల లక్ష్మయ్య, టి నారాయణ, కె. రాఘవేందర్ గౌడ్, తూర్పాటి సతీష్, ఎన్. రాఘవేందర్ గౌడ్, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ ప్రభుత్వం రైతులకు న్యాయం చేస్తుంది

రైతుల చెంతకు రెవెన్యూ అధికారులు

రైతులకు న్యాయం చేసే విధంగా రేవంత్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

రైతు సదస్సులో పాల్గొన్న మాజీ సర్పంచ్ గుండ్లపల్లి సురేందర్



పద్మక్రాంతి, జూన్ 12(ఇబ్రహీంపట్నం ప్రతినిధి):

రైతుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని యాచారం మండలంలోని గడ్డమల్లయ్య గూడ గ్రామ మాజీ సర్పంచ్ గుండ్లపల్లి సురేందర్ రెడ్డి అన్నారు. గురువారం గడ్డమల్లయ్య గూడ గ్రామంలో అధికారులు రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రైతులకు ఉన్న సమస్యలను అధికారులకు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ గుండ్లపల్లి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రైతుల దగ్గరకే రెవెన్యూ యంత్రాంగాన్ని ప్రభుత్వం పంపి భూ సమస్యలు పరిష్కరించేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతులు సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భూములకు సంబంధించి అనేక రకాల పౌర సేవలతో పాటు ప్రభుత్వ పథకాలకు అవసరమైన పలు రకాల ధ్రువీకరణ పత్రాలు ఉచితంగా అందించేందుకు ప్రభుత్వం గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు న్యాయం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ,ప్రజాప్రతినిధులు , రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ పశువైద్య కళాశాలలో ప్రారంభమైన వర్క్ షాప్





పద్మక్రాంతి,జూన్ 12 (రాజేంద్రనగర్ ప్రతినిధి):

సెరిబ్రో వ్యాసిక్యులర్ సొసైటీ ఆఫ్ ఇండియా రాజేంద్రనగర్ పశు వైద్య కళాశాల మరియు రెనోవా హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో 12, 13వ తేదీల్లో రెండు రోజుల పాటు మైక్రో వ్యాసిక్యులర్ మరియు ఎండో వ్యాసిక్యులర్ సంబంధించిన శిక్షణ రాజేంద్రనగర్ పశువైద్య కళాశాలలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ సయ్యద్ అమీర్ భాషా పశుపాల, డాక్టర్ టీవీ ఆర్ కె మూర్తి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదరాబాద్ రాజేంద్రనగర్ పీవీ నరసింహారావు పశు వైద్య యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ ఎం. జ్ఞాన ప్రకాష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా డాక్టర్ డి. రాజా, డాక్టర్ ఐ. దినకర్, డాక్టర్ కే సత్యనారాయణ డాక్టర్ శ్రీధర్ పెద్దిరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా డాక్టర్ సంజయ్ బెహరి డాక్టర్ ద్వారకనాథ్ శ్రీనివాస్, పీవీ నరసింహారావు వాసు వైద్య యూనివర్సిటీ డీన్ ఆఫ్ ఫ్యాకల్టీ డాక్టర్ ఎం ఉదయ్ కుమార్, రాజేంద్రనగర్ పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ డి మధురి పాల్గొన్నారు. రెండు రోజుల వర్క్ షాప్ లో వెటర్నరీ సర్జరీ మెడికల్ న్యూరో సర్జరీ డిపార్ట్మెంట్స్ కు సంబంధించిన సిబ్బంది మరియు పీజీ విద్యార్థులు పాల్గొన్నారు. డాక్టర్ సయ్యద్ అమీర్ భాషా పశుపాల వందనవందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

# సెల్ టవర్ సిగ్నల్స్ రాక ఇబ్బందులు.

- సతమతమవుతున్న వినియోగదారులు.
- కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డు సభ్యులు బరిగేల యాదయ్య.

పద్మక్రాంతి, జూన్ 12, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్:



మిడ్జిల్ మండల కేంద్రంలోని సెల్ టవర్ల సిగ్నల్స్ రాక వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మిడ్జిల్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డు సభ్యుడు బరిగెల యాదయ్య (ఆజం) ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబ్ నగర్ జిల్లా మిడ్జిల్ మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో బి.ఎస్.ఎన్ఎల్, జియో సెల్ నెట్వర్క్ సిగ్నల్స్ లేక వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. సెల్ ఫోన్ వాడకం లేనిదే ప్రపంచమే లేదని, ప్రైవేటు నెట్వర్క్ లతో పోటీలకు ధీటుగా నడుపుతున్న పోటీ ప్రపంచంలో బీఎస్ఎన్ఎల్ లాంటి ప్రభుత్వ నెట్వర్క్, వినియోగదారులకు నెట్వర్క్ సిగ్నల్స్ అందించాల్సింది పోయి, కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న బీఎస్ఎన్ఎల్ నెట్వర్క్ అధికారులు ప్రజల వినియోగదారుల ఇబ్బందులపై నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదని ఆయన అన్నారు.. గతంలో మండల కేంద్రములో బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో సిబ్బంది అందుబాటులో ఉండేవారన్నారు. అప్పట్లో సమస్యలు విన్నవించేవారమని తెలిపారు. ఆ కార్యాలయాన్ని ఎత్తివేసినప్పటి నుంచి ఇవే సమస్యలు తలెత్తుతున్నాయన్నారు.

తిరిగి బీఎస్ఎన్ఎల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి ప్రైవేటు నెట్వర్క్ ల ద్వారా వినియోగదారులకు ఇబ్బందులు తీర్చాలని సంబదిత అధికారులను కోరారు.

# జడ్చర్లలో భారీ వర్షం..

- నేతాజీ చౌరస్తా వద్ద ట్రాఫిక్ జామ్.
- ఘటన స్థలానికి వెంటనే చేరుకున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి.





పద్మక్రాంతి, జూన్ 12, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/మిడ్జిల్ :

వర్షపు నీటికి రోడ్డుపై వరద, డ్రైనేజీ సమస్యలపై చర్యలకు తీసుకుంటామని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు. గురువారం జడ్చర్లలో కురిసిన భారీ వర్షం కారణంగా, జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని నేతాజీ చౌరస్తా వైపు వెళ్లే ప్రధాన రహదారిపై భారీగా వరద నీరు చేరింది. ఈకారణంగా వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సమాచారం అందుకున్న వెంటనే జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తక్షణమే ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు.

మున్సిపల్ కమిషనర్కు ఫోన్ చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. వరద నీటిని రహదారికి పక్కకు మళ్లించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణలో స్వయంగా పాల్గొని ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసారు.

# రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని సందర్శన

రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ.





హైదరాబాద్ జూన్ 12, (పద్మక్రాంతి ప్రతినిధి):

రేణుక ఎల్లమ్మ కళ్యాణం పురస్కరించుకొని బల్కంపేట్ ఎల్లమ్మ టెంపుల్ ను గురువారం ఎండోమెంట్ ఉన్నతాధికారులతో రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ ఆకస్మికంగా సందర్శించారు. దేవాలయ%శీ% సమీపంలో అసంపూర్తిగా ఉన్న మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ నిర్మాణ పనులపై మంత్రి అధికారులతో ఆరా తీశారు. అమ్మవారి కళ్యాణం... బోనాల పండుగ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందుకు కలగకుండా చూసుకోవాలని స్థానిక ఎండోమెంట్ అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. మంత్రి సురేఖ రాగానే దేవాలయంలో కళ్యాణం, బోనాల పండుగ ఏర్పాట్లను మంత్రికి స్థానిక ఎండోమెంట్ అధికారులు నివేదించారు. తనిఖీ అనంతరం బల్కంపేట అమ్మవారికి మంత్రి సురేఖ ప్రత్యేక పూజలు చేశారు.


# సన్న, చిన్న కారు రైతుల ప్రయోజనాల కోసం వ్యవసాయ విశ్వవిద్యాలయం కొత్త వ్యూహాలు

- ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం. కోదండరాం

పద్మక్రాంతి,జూన్ 12 (రాజేంద్రనగర్ ప్రతినిధి):



సన్న, చిన్న కారు రైతుల ప్రయోజనాల కోసం వ్యవసాయ విశ్వవిద్యాలయం కొత్త వ్యూహాలు అమలు చేయాలని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం. కోదండరాం అన్నారు. రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం 61వ వ్యవస్థాపక దినోత్సవం గురువారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం. కోదండరాం వ్యవస్థాపక దినోత్సవ ప్రసంగం చేశారు. అద్భుతమైన వారసత్వం - భవిష్యత్తు సవాళ్లు అన్న అంశంపై ఆయన ప్రసంగించారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశ ఆహార అవసరాలు తీర్చే ఉద్దేశంతో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ వ్యవసాయ విశ్వవిద్యాలయాలు ఏర్పడ్డాయని అందులో భాగంగానే హైదరాబాద్ లోనూ 1964లో వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటైందన్నారు. ఆ విశ్వవిద్యాలయం రూపొందించిన ఎన్నో వంగడాలు దేశవ్యాప్తంగా ఆదరణ పొందాయన్నారు. దేశంలో అమలు చేసిన భూ సంస్కరణలు, హరిత విప్లవాలు సత్ఫలితాలు ఇచ్చినప్పటికీ కొన్ని అసమానతలకి కారణం అయ్యాయని కోదండరాం వివరించారు. తెలంగాణలోనూ రైతాంగం తీవ్ర దుర్భర పరిస్థితుల్ని ఎదుర్కొన్నదని చివరకు ఆత్మహత్యలకు పాల్పడే దుస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పుడు ప్రత్యేక తెలంగాణ సహకారం అయిందని కాబట్టి సన్న, చిన్నకారు రైతాంగ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన విశ్వవిద్యాయానికి సూచించారు. రైతులకి ఉత్పత్తి వ్యయం పెరిగిపోతుండడంతో పాటు తమ పంటలకి సరైన గిట్టుబాటు ధరలు లభించడం లేదన్నారు. దానితోపాటు వాతావరణ మార్పుల వల్ల రైతాంగం కొత్త సవాళ్లు ఎదుర్కొంటుందన్నారు. ఈ నేపథ్యంలో సన్న, చిన్నకారు రైతాంగానికి ప్రయోజనకరమైన నూతన వ్యూహాల్ని అనుసరించాలని,విశ్వవిద్యాలయం తమ పాత్రని పునర్ నిర్వచించుకోవాలని కోదండరాం సూచించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం సహా అన్ని విశ్వవిద్యాలయాలల్లోనూ పెద్ద ఎత్తున ఖాళీలు ఉన్నాయని ప్రస్తుత ప్రభుత్వం వాటిని భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటుందన్నారు. రైతులు సంఘటితంగా సహకార ధోరణితో పని చేయాలన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈ మధ్య నిర్వహిస్తున్న 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమాన్ని కోదండరాం అభినందించారు. భవిష్యత్తులోనూ ఇటువంటివి కొనసాగించాలని కోదండరాం సూచించారు. వాతావరణ మార్పుల వల్ల వ్యవసాయం తీవ్రమైన మార్పులకి లోను కానుందని ప్రముఖ పాత్రికేయుడు పాశం యాదగిరి అన్నారు. నేడు నకిలీ విత్తనాలు, ఎరువులతో రైతులు కుదేలవుతున్నారని, భూసారం క్షీణిస్తుందన్నారు. విశ్వవిద్యాలయం తెలంగాణ సాంప్రదాయ పంటలు, చిరుధాన్యాలపై పరిశోధనలు చేసి రైతాంగానికి ఉపయోగపడాలని పాశం యాదగిరి సూచించారు. రైతు, వ్యవసాయం సుభిక్షంగా ఉండాలంటే వ్యవసాయ, ఉద్యాన, వెటర్నరీ విశ్వవిద్యాలయాలు సమన్వయంతో పనిచేయాలని మాజీ ఐఏఎస్ వి. నాగిరెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయం గత ఘన చరిత్రని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తు ప్రణాళికలు



రూపొందించుకోవాలని నాగిరెడ్డి సూచించారు. తెలంగాణ పరిస్థితుల నేపథ్యంలో సమర్థ నీటి యాజమాన్యం అత్యవసరం అని విశ్వవిద్యాలయ పూర్వ ఉపకులపతి డాక్టర్ ఎస్. రఘువర్ధన్ రెడ్డి అన్నారు. తాను ఉపకులపతిగా ఉన్నప్పుడు అనేక దేశ, విదేశీ విశ్వవిద్యాలయాలతో ఒప్పందాలు కుదుర్చుకొని పనిచేశామని.. వాటిని పునరుద్ధరించాలని ప్రస్తుత ఉపకులపతి జానయ్యకు సూచించారు. విశ్వవిద్యాలయం పరిధిలో మంచి ఏరువాక కేంద్రాలు, కృషి విజ్ఞాన కేంద్రాలు ఉన్నాయని వాటి ద్వారా సమర్థవంతమైన విస్తరణ సేవలు రైతాంగానికి అందించాలని రఘువర్ధన్ రెడ్డి సూచించారు. దేశంలో ఏర్పాటైన రెండవ వ్యవసాయ విశ్వవిద్యాలయ 61వ వ్యవస్థాపక దినోత్సవం తన హయాంలో నిర్వహించడం తనకు చాలా సంతోషాన్నిస్తుందని పిజేటిఏయు ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అన్నారు. తాను ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత వ్యవస్థల్ని పునర్ వ్యవస్థీకరిస్తూ కొత్త విభాగాల్ని ఏర్పాటు చేశానన్నారు. డిజిటల్ అగ్రికల్చర్ కోసం ప్రత్యేక విభాగం, సహజ వనరుల, పర్యావరణ విభాగం తదితరాలు ఏర్పాటు చేశామన్నారు. వెస్ట్రన్ సిడ్నీ యూనివర్సిటీతో కలిసి తొలిసారి ద్యూయల్ డిగ్రీ ప్రవేశపెట్టనున్నామని జానయ్య వివరించారు. మూడు విశ్వవిద్యాలయాలు కలిసి పనిచేస్తూ రైతాంగానికి అధునాతన టెక్నాలజీలు సేవల్ని అందించాలని కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ డి. రాజి రెడ్డి, పి.వి నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం ఉపకులపతి జ్ఞాన ప్రకాష్ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా 60 ఏళ్ల విశ్వవిద్యాలయం ప్రస్థానానికి సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. అలాగే ఒక వీడియోని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, పూర్వ అధికారులు, బోధన, బోధనతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167

పద్మక్రాంతి

(వాస్తవాలు వెలుగులోకి)

తెలుగు దినపత్రిక

## ప్రభుత్వ బడిలో..నాణ్యమైన విద్యా

- మెదక్ డీఈవో రాధాకిషన్



**పాపన్నపేట, జూన్.12 (పద్మక్రాంతి)**

విద్యార్థుల తల్లితండ్రులు గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలను ఆదరించాలని మెదక్ జిల్లా విద్యాధికారి రాధాకిషన్ పేర్కొన్నారు.గురువారం గాజులగూడెం ప్రాథమిక పాఠశాల పున:ప్రారంభం సందర్బంగా పాల్గొన్నారు.ఆవరణలో మొక్కలు నాటి,విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్స్ అందజేశారు.ఈసందర్బంగా మెదక్ డీఈవో మాట్లాడారు.ప్రభుత్వ బడిలో ప్రతిభ గల్గిన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యా బోధన ఉంటుందన్నారు.విద్యార్థులకు ఉచితంగా ప్రభుత్వం పుస్తకాలు,దుస్తులు అందజేస్తున్నట్లు వివరించారు.ఇందులో భాగంగా ఎంఈవో ప్రతాప్ రెడ్డి,ప్రధానోపాధ్యాయులు సాయిసిరి,ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి,వేణుగోపాల్,సాయిలు చారీ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అంజు మల్లేశం,ఏడుపాయల మాజీ చైర్మన్ బాలాగౌడ్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు పాఠ్య, నోటు పుస్తకాలు, యూనిఫాం పంపిణీ



**పద్మక్రాంతి,జూన్ 12 (రాజేంద్రనగర్ ప్రతినిధి):**

బడిబాట మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా ఈ రోజు ఉదయం 9.00 గంటలకు బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ పరిధిలోని హైదర్ షాకోట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు మరియు యూనిఫారంలు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సైదిరెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా విద్యాధికారి శుశిందర్ రావు ముఖ్య అతిథిగా హాజరై బిజెఎంసి కమిషనర్ బి. శరత్ చంద్ర, గండిపేట మండల విద్యాధికారి విజయ్ కుమార్ తో కలిసి హాజరై విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలను, ఏక రూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బి జె ఎం సి అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి ఆ పార్టీ నాయకులు ప్రేమ్ కుమార్, బోగాల శ్రీనివాస్, కొరివి గణేష్ స్థానిక వివిధ పార్టీల నాయకులు, విద్యార్థులు మరియు తలిదండ్రులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శ.

- మాజీ మంత్రి లక్ష్మారెడ్డి.





**పద్మక్రాంతి, జూన్ 12, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :**

మండలంలోని బోయిన్ పల్లి స్లేట్ గ్రామర్ స్కూల్ కరెస్పాండెంట్ రవీందర్ రెడ్డి కుమారుడు హిమ వంశీకర్ రెడ్డి ఈనెల 9న అనారోగ్యంతో మృతి చెందారు. ఇదే గ్రామానికి చెందిన ఎరుకలి బాలయ్య (70) అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి బాలయ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం గ్రామ మాజీ సర్పంచ్ సింగిరెడ్డి నారాయణరెడ్డి ద్వారా, ఎరుకలి బాలయ్య అంత్యక్రియలకు రూ.5000 ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## గుజరాత్ ఘోర విమాన ప్రమాదంపై దిగ్భ్రాంతి.

- బిజెపి నాయకులు ఆచారి, ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి.

**పద్మక్రాంతి, జూన్ 12, ఉమ్మడి మహబూబ్ న గర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :**



గుజరాత్ లో నివాసాల మీద విమానం కూలడంతో జరిగిన ఘోర ప్రమాదంలో ప్రయాణికులు, సామాన్యులు, సహా, వైద్య విద్యార్థులు మరణించడం పట్ల బీజేపీ నాయకులు తల్లోజు ఆచారి, ముచ్చర్ల జనార్ధన్ రెడ్డిలు తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. మ–ర ణి ం చి న కుటుంబాలను ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆర్థికంగా ఆదుకోవాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వారు కోరారు.



## ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల వేతనాలు

- తక్షణమే విడుదల చేయాలి
- టిఎస్ఎన్.హెచ్.ఎం. ఫెడరేషన్

యూనియన్ సెక్రటరీ ఎం.డి. రహీమ్

**పద్మక్రాంతి,జూన్ 12 (రాజేంద్రనగర్ ప్రతినిధి):**



జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ హెచ్ ఎం) ఉద్యోగుల వేతనాలను తక్షణమే విడుదల చేయాలని, అలాగే ఏడు నెలల పీఆర్సీ (పిఆర్ సి) బకాయిలను కూడా చెల్లించాలని టీఎస్ఎన్ హెచ్ఎం ఫెడరేషన్ యూనియన్ కార్యదర్శి బండి రహీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఎన్.హెచ్.ఎం. ఫెడరేషన్ యూనియన్ సెక్రటరీ ఎం.డి. రహీమ్ ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల జీతాలు చాలా తక్కువగా ఉన్నాయని, ప్రభుత్వం ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకుని వెంటనే జీతాలు విడుదల చేయాలని ఆయన తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల జీతాలు తక్కువగా ఉండటం వల్ల అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలని ఆయన కోరారు.

## ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని ప్రారంభం.

**హాజరైన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి.**




**పద్మక్రాంతి, జూన్ 12, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :**



మిడ్జిల్ మండల కేంద్రంలోని ఎండి జహంగీర్ నూతనంగా హాకా అగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఎండి మైబు, (స్క్రాప్ దుకాణం) యజమాని, కోట్ల పర్వతాలు, పల్లె శ్రీనివాసులు, ఎండి మహమ్మద్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో బాదేపల్లి మార్కెట్ చైర్ పర్సన్ తంగేళ్ళ జ్యోతి, జడ్చర్ల సిఐ నాగేందర్ గౌడ్, ఎమ్మార్వో రాజు, ఎంపీడీవో గీతాంజలి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండీ గౌస్ రబ్బాని, శారద వెంకటయ్య, మాజీ ఎంపిటిసి గౌస్, మేడిపల్లి బాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు బోధన జరగాలి

**శ్రీరాం నగర్ మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి**




**పద్మక్రాంతి,జూన్ 12 (చేవెళ్ల ప్రతినిధి):**

నూతన విద్యా సంవత్సరంలో విద్యార్దులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యా బోధన సాగాలని శ్రీరామ్ నగర్ గ్రామ మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి అన్నారు.ప్రాథమిక ఉన్నత పాఠశాల గురువారం ప్రారంభమైన సందర్భంగా ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు రాత పుస్తకాలు మరియు ఏక రూప దుస్తులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రాం రెడ్డి,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ వినోద హాజరై విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలను ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నరేశ్ తో పాటు వార్డు సభ్యులు మెయిన్ రెడ్డి శివ శంకర్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు యువకులు మరియు ప్రధానోపాధ్యాయులు జంగయ్య. ఉపాధ్యాయులు . స్వర్ణలత,రవి,శ్రీ లత పాల్గొన్నారు.

## ప్రతి ఆడపిల్ల ఇంటికి వెలుగు లాంటివారు.

**తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.**



**వికారాబాద్, జూన్ 12, (పద్మక్రాంతి ప్రతినిధి):**

ప్రతి ఆడపిల్ల ఇంటికి వెలుగు లాంటివారని తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా గురువారం ఆయన మినిస్టర్స్ క్వార్టర్స్ లో పిఎల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అయన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఆడపిల్లను పుట్టనిద్దాం బతకనిద్దాం చదవనిద్దాం ఎదగనిద్దామని, ఆడపిల్ల దేశానికి గర్వకారణం అన్నారు. ఆడపిల్ల ఇంట్లో ఉంటే ఇంటికి ఎంతో అందం ఉంటుందన్నారు. నేటి పిల్లలే రేపటి పౌరులు ఆ పిల్లలే కాబోయే రాజకీయ నాయకులు, ఉద్యోగస్తులు, సైంటిస్టులు, కలెక్టర్లు, ఎస్పీలు అనేక హోదాల్లో ఉండగలుగుతారని పేర్కొన్నారు. ప్రతి ఆడపిల్లని రక్షించుకోని వారి భవిష్యత్తుకి బంగారు బాటలు వేయాలన్నారు. ఆడపిల్లలకు కాంగ్రెస్ ప్రభుత్వము అండగా ఉంటుందని తెలిపారు.

పి ఎల్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ పిల్లోడి లక్ష్మయ్య మాట్లాడుతూ..ప్రతి ఆడపిల్లను పుట్టనిద్దాం బ్రతకనిద్దాం చదవనిద్దామని తెలిపారు.

మగ పిల్లలతో సమానంగా ప్రతి ఆడపిల్లని సమానంగా చూడాలన్నారు వారికి కావలసినటువంటి సదుపాయాలు ప్రభుత్వము సహాయ సహకారాలు అందించాలన్నారు.

ప్రతి ప్రతి పాఠశాలలో ఆడపిల్లలకి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గొల్ల రాములు, సుభాష్, సత్యనారాయణ, డాక్టర్ ఆరేపల్లి రాజేందర్, ఎన్టిపిసి తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కలిసిన ఉత్తరప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ సతీష్ మహానా.

**హైదరాబాద్, జూన్ 12 పద్మక్రాంతి ప్రతినిధి:**



తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ను ఉత్తరప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ సతీష్ మహానా మర్యాద పూర్వకంగా కలిశారు.

హైదరాబాద్ పర్యటనకు వచ్చిన సతీష్ మహానా దంపతులు బంజారాహిల్స్, మంత్రుల నివాసంలోని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ అధికార నివాసానికి విచ్చేసారు. తన నివాసానికి విచ్చేసిన ఉత్తరప్రదేశ్ స్పీకర్ దంపతులను స్పీకర్ శాలువా, పుష్ప గుచ్ఛంతో సన్మానించి మెమెంటో బహుకరించారు. ఈసందర్భంగా తెలంగాణ, ఉత్తరప్రదేశ్ శాసనసభల నిర్వాహణపై ఇరువురు స్పీకర్లు ముచ్చటించారు.

## మిడ్జిల్ లో జడ్పిహెచ్ఎస్ లో బడిబాట.

**పాఠ్యపుస్తకాలు, యూనిఫాం పంపిణీ చేసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి.**






**పద్మక్రాంతి, జూన్ 12, ఉమ్మడి మహబూబ్ న గర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్:**

బడిబాట కార్యక్రమంలో భాగంగా మిడ్జిల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల జడ్పిహెచ్ఎస్ లో గురువారం ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు పంపిణీ చేశారు. అనంతరం మహిళా సమైక్య కార్యాలయంలో గ్రామీణ స్వరాజ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి ,పాఠశాల సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, తల్లిదండ్రులు హాజరయ్యారు.

## పాఠ్యపుస్తకాలు ఏక దుస్తులు పంపిణీ.

- ఉరుకొండ ఎంపీడీవో కృష్ణయ్య.



**ఉర్కొండ,జూన్ 12, పద్మక్రాంతి :**

విద్యా సంవత్సరం 2025-26 ప్రారంభం సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు ఊర్కొండ మండల పరిధిలోని యం.పి.హెచ్.ఎస్. ఊర్కొండ, జడ్.పి.హెచ్.ఎస్. మాధారం, యు.పి. ఎస్. గుడిగానిపల్లి పాఠశాలల విద్యార్థులకు ఉరుకొండ ఎంపీడీవో కృష్ణయ్య పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కావాలంటే మంచి విద్య, నాణ్యమైన ఆహారం అందిస్తూ శారీరక ధృడత్వం, మానసికోల్లాసం కొరకు ఆటల పోటీలు నిర్వహిస్తుందన్నారు.

విద్యార్థులను అన్ని రకాలుగా మంచి మార్గంలో నడుచుకొనునట్లు ఉపాధ్యాయులు కృషి చేయుటకు, ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలు ఉన్నతంగా పనిచేస్తున్నా యన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మణ్, ఏపీయం సంతోష్, సబ్ ఇన్స్పెక్టర్, కృష్ణదేవ, ఏపిఓ నర్సింహా, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## వైభవంగా శ్లోక స్కూల్ ప్రారంభోత్సవ వేడుకలు






**పటాన్చెరు, జూన్ 12, పద్మక్రాంతి:**

ఇస్నాపూర్ లో శ్లోక స్కూల్ ప్రారంభోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. విద్యార్థుల ఆటపాటలతో సంస్కృతిక కార్యక్రమాలతో శ్లోక స్కూల్ ప్రాంగణమంతా సందడిగా మారింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నాయకులు వెంకటరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమశిక్షణతో చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్లోక స్కూల్ చైర్మన్ జైపాల్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అంజనా దేవి,అకాడమిక్ కోఆర్డినేటర్ తిరుపతి రెడ్డి, ప్రిన్సిపల్ కృష్ణవేణి, విద్యార్థులు, తల్లిదండ్రులు భారీగా హాజరయ్యారు.

## క్వారీ గుంతలో పడి ఇద్దరు చిన్నారుల మృతి

తల్లిదండ్రుల కన్నీరుమున్నీరు

**మేడ్చెల్,జూన్ 12(పద్మక్రాంతి):**

మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ పరిధిలోని అరుంధతి నగర్ లో విషాదం చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు క్వారీ గుంతలో పడి ఇద్దరు చిన్నారులు మృతిచెందారు. మృతి చెందిన చిన్నారులు దుర్గా ప్రసాద్ (11), సుబ్రహ్మణ్యం(8)గా గుర్తించారు పోలీసులు. చిన్నారులు అరుంధతి నగర్ లో వుండే బంధువుల ఇంటికి వచ్చారు. నిన్న మధ్యాహ్నం ఇంటి నుంచి ఆడుకునేందుకు వెళ్లారు. ప్రమాదవశాత్తు క్వారీ గుంతలో పడి శవాలుగా తేలడంతో తీవ్ర విషాదం చోటు-చేసుకుంది. అయితే చిన్నారుల కోసం కుటు-ంబ సభ్యులు వెతకగా ఆచూకీ లభించలేదు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు చిన్నారుల కోసం వెతకడం ప్రారంభించారు. ఈ క్రమంలో క్వారీ గుంతవైపు వెళ్లిన కొందరు వ్యక్తులు చిన్నారుల మృతదేహాలు నీటిలో తేలియాడడం చూసి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు చిన్నారులు క్వారి గుంతలో శవాలుగా తేలడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు కుటుంబ సభ్యులు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# బాదేపల్లి హైస్కూల్ శతాబ్ది సంబరాలు చరిత్రలో నిలిచిపోవాలి.

- జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి.

**పద్మక్రాంతి, జూన్ 12, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్:**

జడ్చర్ల మండల కేంద్రంలోని బాదేపల్లి బాలుర బెడ్పి హైస్కూల్ శతాబ్ది ఉత్సవాలను చరిత్రలో నిలిచిపోయేలా చేసుకుందామని స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. హైస్కూల్ 100ఏళ్లు పూర్తయిన సందర్భంగా గురువారం పూర్వ విద్యార్థుల కో ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హైస్కూల్ 100ఏళ్లు పూర్తయిన సందర్భంగా పూర్వ, ప్రస్తుత విద్యార్థులు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. కో ఆర్డినేషన్ కమిటి తేది నిర్ణయిస్తే మూడురోజుల ఉత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్, మంత్రులను ఆహ్వానించే బాధ్యత తీసుకుంటానన్నారు.

ఈ సంబరాలు మునుపెన్నడు ఎక్కడ జరగిని విదంగా చేసుకుందామని, అందుకు తనవంతు పూర్తి సహకారం అందిస్తానన్నారు. శీతాకాల విడిదికి హైదరాబాద్ వచ్చే రాష్ట్రపతిని ఆహ్వానించి అదే సమయంలో వేడుకలు జరుపుకుందామని కో ఆర్డినేషన్ కమిటి సభ్యులు తెలిపారని, దీంతో ముఖ్యంత్రి ద్వారా ప్రయత్నిద్దామన్నారు. త్వరలోనే కో ఆర్డినేషన్ కమిటిని ముఖ్యమంత్రి వద్దకు. తీసుకువెళ్తానని ప్రకటించారు. మహబూబ్ నగర్ ఎంపి డీకే అరుణను సైతం కలుసుకుని రాష్ట్రపతిని ఆహ్వానిద్దామన్నారు. విద్యారంగ అభివృద్ధికి నిరంతరం పాటు పడతానని, శతాబ్ది



ఉత్సవాల వేళ పాఠశాలను మరింత అభివృద్ధిలోకి తీసుకెళ్లామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల కో ఆర్డినేషన్ కమిటి సభ్యులు బి.రవిశంకర్, వి. కృష్ణ, రమణాచార్యులు, ఇబ్రహీం, వెంకటేశ్, పెద్దిబాలు, పరమటయ్య, శ్రీహరి, సంతోష్ చారి, బాబర్లతోపాటు పట్టణ ప్రముఖులు బి.శివకుమార్, కె. లక్ష్మయ్య, యాదయ్య, ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, ఎంఈఓ మంజులాదేవి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# యువత స్వశక్తితో ఎదిగినప్పుడే సమాజం ఎదుగుతుంది.

- షాద్ నగర్ లోని పాలమూరు రోడ్డులో ఘనంగా డైమండ్ బావర్చి ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభం.
- ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి.





**షాద్ నగర్, జూన్ 12, (పద్మక్రాంతి ప్రతినిధి):**

యువత స్వశక్తితో ఎదిగినప్పుడే సమాజం బాగుపడుతుందని, వ్యాపార రంగంలో అభివృద్ధి సాధించి ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. గురువారం మహబూబ్ నగర్ రోడ్డులో గల సాయిబాబా దేవాలయం కమాన్ వద్ద డైమండ్ బావర్చి ఫ్యామిలీ రెస్టారెంట్ ను యజమాని శివ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి నూతన డైమండ్ బావర్చి ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించారు. ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డిని యజమాని శివ సాదరంగా ఆహ్వానించి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సి నాగర్ కుంట నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. యువత ప్రభుత్వ ఉద్యోగాల కొరకై ఎదురు చూడకుండా, ఆధారపడకుండా తమకున్న ప్రత్యేక నైపుణ్యాలతో కుటుంబ అభివృద్ధి సమాజాభివృద్ధి చెందుతుందన్నారు.

వ్యాపార రంగంలో స్థిరంగా ఎదిగి ఆర్థిక అభివృద్ధి పై తమ పట్టు సాధించాలన్నారు.

ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, మాజీ పి ఏ సి ఎస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, కౌన్సిలర్స్ వెంకట్రాంరెడ్డి, జూపల్లి కౌసల్య శంకర్, పిల్లి శారదా శేఖర్, శ్రీశైలం గౌడ్, నాయకులు మంగులాల్, నాగిళ్ళ వెంకటేష్, దినేష్ సాగర్, సుధీర్, మధు తదితరులు పాల్గొన్నారు.

# బడిబాటలో అంగన్వాడి విద్యార్థులు..

- అంగన్‌వాడీ విద్యార్థులకూ సంబంధించిన కిట్లను అందించిన
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు విగ్నేశ్వర్ రెడ్డి

**నందిగామ, 12 జూన్ ( పద్మక్రాంతి ప్రతి ):**

అంగన్‌వాడి కేంద్రాల్లో మూడు నుంచి ఆరేళ్లలోపు పిల్లలకు ,పలక బలపాలు, పెన్ను, పెన్సిల్ కిట్లను అందించాలని నిర్ణయించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు విగ్నేశ్వర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి విద్యార్థులు పలక బలపాలతో చక్కటి అక్షరాలను దిద్దుతూ ఉన్నత చదువులు చదవాలని ఆకాంక్షిస్తూ అంగన్వాడి విద్యార్థులకు అండగా ఉంటానని అన్నారు. ప్రభుత్వ పాఠశాల అంగన్వాడి విద్యార్థులు బడిబాట ఎంచుకొని విద్యా బోధనకు ఈరోజు నుండి ప్రారంభమయ్యారన్నారు . ఉపాధ్యాయులు అంగన్వాడి విద్యార్థులకు మంచి బోధన కల్పించాలని అంగన్వాడి విద్యార్థులకు ఇలాంటి అవసరం ఉన్న నేను అందిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అంగన్వాడీ టీచర్ సువర్ణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు పర్వతాలు, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రఘుపతి రెడ్డి, మల్లేష్, మైనార్టీ ప్రెసిడెంట్ మొహమ్మద్ జాఫర్, మొహమ్మద్ హమీద్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# వృద్ధు రాలుపై అత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి!

– సిపిఎం పార్టీ కార్యవర్గ సభ్యుడు చందు నాయక్

**పద్మక్రాంతి,జూన్ 12 (యాచారం):**

మండల పరిధిలోని మంతన్ గౌరెల్లి గ్రామంలో వృద్ధురాలు(90) పై అత్యాచారం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చందు నాయక్ మాట్లాడుతూ.. వృద్ధురాలు పై అత్యాచారం చేసిన ఘటన సభ్య సమాజం తల దించుకునేలా ఉందని అన్నారు. వృద్ధురాలు తన ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని దుండగులు, అత్యాచారం చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. దేశానికి స్వాతంత్రం



వచ్చి 78 సంవత్సరాలు పూర్తి అయిన మహిళలకు రక్షణ లేదని విమర్శించారు. దేశంలో రోజుకు ఎక్కడో ఒకచోట అత్యాచారాలు మానభంగాలు జరుగుతున్నాయి.దీనికి కారణం కొంతమంది యువత గంజాయి కి, డ్రగ్స్ కి, మద్యానికి అలవాటు పడి ఇలాంటి అరాచకాలు చేస్తున్నారని మండిపడ్డారు.గంజాయి డ్రగ్స్ మద్యం క్రయవిక్రయాలు జరిపే వారిపై ప్రభుత్వం తక్షణమే దృష్టి పెట్టి గంజాయి డ్రగ్స్ మద్యాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటన మళ్లీ జరగకుండా ప్రభుత్వం భద్రత కల్పించాలన్నారు.అదే విధంగా వృద్ధురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మాజీ ఎంపీటీసీ కె. తావు నాయక్, గ్రామ శాఖ కార్యదర్శి కందుల శ్రీరాములు, పార్టీ నాయకులు బట్టు జంగయ్య, కే కుమార్, పంతు నాయక్ ,భాస్కర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రీమ్‌లైనర్ విమానాల భద్రతపై అనుమానాలు

**ఉత్పత్తి..నాణ్యతలపై పలు సందేహాలు**

**అహ్మదాబాద్,జూన్12(పద్మక్రాంతి):**

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోని ఎయిర్ ఇండియా విమానం ప్రమాదానికి గురైంది. లండన్‌లోని గాట్విక్‌కు వెళ్తున్న ఎయిర్ ఇండియాకు చెందిన ఏఐ-171 కుప్పకూలింది. ఇది బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం. టేకాఫ్ అయిన కొద్ది సమయంలోనే అదుపు తప్పింది. విమానంలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ప్రమాదం తర్వాత సంఘటనా స్థలానికి చేరుకొని, సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం నేపథ్యంలో బోయింగ్ 787-8 డ్రీమ్ లైనర్ విమానాల భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. గతంలోనూ ఈ విమానాలు వివాదాల్లో కూరుకుపోయాయి. ఉత్పత్తి పక్రియ.. నాణ్యతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గతంలో ఫ్యూజ్‌లేజ్ షిమ్మింగ్, స్కిన్ సర్ఫేసింగ్ సమస్యలపై పలువురు ఇంజినీర్లు ఆరోపణలు వ్యక్తం చేశారు. బోయింగ్ అక్రమాలకు పాల్పడు తోందంటూనే,.. విమానాల తయారీలో షార్ట్‌కట్స్ వైఫల్యాలపై హెచ్చరికలు జారీ చేశారు. ఈ క్రమంలో 2020లో అనేక బోయింగ్ 787 విమానాలను ఫ్యూజ్‌లేజ్ షిమ్మింగ్ స్కిన్ సర్ఫేసింగ్ సహా నాణ్యత నియంత్రణల సమస్యల కారణంగా గ్రౌండింగ్ చేశారు. బోయింగ్ ఇంజినీర్ సామ్ సలేహ్‌పూర్ 787, 777 రెండింటిలోనూ తయారీ షార్ట్‌కట్స్, తయారీ వైఫల్యాలపై హెచ్చరికలు చేశారు. ఆయా సమస్యలు విమానాల వయసు పెరిగే కొద్ది ప్రమాదాల బారినపడే అవకాశాలుంటాయని హెచ్చరించారు. విజిల్‌బ్లోయర్ వాదనలపై ఎఫ్ఏఏ సైతం దర్యాప్తు చేశారు. 787 నిర్మాణాన్ని ప్రభావితం చేసే ఏరోస్పేస్ -గ్రేడ్ -టైటానియం మిశ్రమం బదులుగా స్టాండర్డ్ -టైటానియం తదితన పదార్థాలను వినియోగిస్తున్నట్లు- ఎఫ్ఏఏ గుర్తించింది. 787 డ్రీమ్‌లైనర్ ఉత్పత్తిలో బోయింగ్ అనేక సమస్యలను ఎదుర్కొంది. ప్రధాన సమస్యల్లో ఒకటి దాని సరఫరా గొలుసు, ఉత్పత్తి పక్రియలో జాప్యం. అలాగే, బోయింగ్ విమానం ఈ మోడల్‌లోని భాగాలకు నాణ్యత నియంత్రణ లేదని తేలింది. దాంతో భద్రతా సమస్యలను లేవనెత్తింది. భద్రతా సమస్యల కారణంగా, విమానం భద్రత, నాణ్యతను ప్రశ్నించిన నియంత్రణ సంస్థల నుంచి బోయింగ్ దర్యాప్తులను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ వివాదాలు బోయింగ్‌కు ఆర్థిక నష్టాలను తీసుకువచ్చాయి.

# అనుమతి లేకుండా నడుస్తున్న త్రిపుర రిసార్ట్ ను సీజ్ చేయాలి

## సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్



**పద్మక్రాంతి,జూన్ 12 (చేవెళ్ల ప్రతినిధి):**

చేవెళ్ల పట్టణ కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేవెళ్ల ఆర్డిఓ అనుమతి లేకుండా నడుస్తున్న త్రిపుర రిసార్ట్ ను సీజ్ చేయాలని సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ డిమాండ్ చేశారు. గురువారం త్రిపుర రిసార్ట్స్ ను వెంటనే సీజ్ చేయాలని కోరుతూ చేవెళ్ల డివిజన్ ఆర్డీవో చంద్రకళకు వినతిపత్రం సిపిఎం నాయకుల బృందం సమర్పించింది. చేవెళ్ల మండల పరిధిలోని వీర్లపల్లి రెవెన్యూ పరిధిలో అనుమతి లేకుండా నడిపిస్తూ, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న త్రిపుర రిసార్ట్ యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకొని సీజ్ చేయాలని సిపిఎం నాయకుల బృందం ఆర్డీవో విజ్ఞప్తి చేశారు. ఈర్లపల్లి 111 జీవో పరిధిలోకి వస్తుందని అక్కడ రిసార్టకు ఎలాంటి అనుమతి ప్రభుత్వం ఇవ్వలేదు. అనుమతి లేకుండా నడుస్తున్న త్రిపుర రిసార్ట్ అధికారులు ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని సిపిఎం నాయకులు ప్రశ్నించారు. వెంటనే త్రిపుర రిసార్ట్ను సీజ్ చేయాలని లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని సిపిఎం నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ కమ్ సభ్యుడు ఎర్రవల్లి శ్రీనివాస్, కెవిపిఎస్ నాయకులు ఉప్పరి చంద్రశేఖర్, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల కార్యదర్శి చందు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతలను పాటించాలి

**పాఠశాలల బస్సు డ్రైవర్లకు అవగాహన సమావేశం**

**సూర్యాపేట,జూన్ 12(పద్మక్రాంతి):**

పాఠశాలల బస్సు డ్రైవర్లు బస్సు నడిపేటప్పుడు రహదారి భద్రతా నియమాలు తప్పక పాటించాలని కోదాడ మోటార్ వాహన తనిఖీ అధికారి షేక్ జిలాని అన్నారు. గురువారం కోదాడలో పాఠశాలల బస్సు డ్రైవర్లకు అవగాహన సమావేశం ఏర్పాటు- చేసి మాట్లాడారు. విద్యార్థులతో వెళ్లే వాహనాల్లో సహాయకులను ఏర్పాటు- చేసుకోవాలన్నారు. కోదాడ పరిధిలో 220కి పైగా స్కూల్స్, కాలేజీల బస్సులు ఉన్నాయని, అందులో ఇప్పటి వరకు 95 శాతం వాహన సామర్థ్య పరీక్షలు చేయించినట్లు- తెలిపారు. మిగిలిన బస్సులు కూడా త్వరగా వాహన సామర్థ్య పరీక్షలు చేయించాలన్నారు.

స్కూల్ యాజమాన్యాలు నైపుణ్యం గల డ్రైవర్లను నియమించుకోవాలని, పిల్లలను బస్సు ఎక్కించే టప్పుడు, దించేటప్పుడు నిర్దేశిరచిన ప్రదేశాల్లో మాత్రమే బస్సులను నిలుపుదల చేయాలన్నారు. డ్రైవర్లు ఓవర్ టేకింగ్ చేయవద్దని సూచించారు. బస్సు డ్రైవర్లు మద్యం సేవించి, సెల్‌ఫోన్లు ఉపయోగించినట్లు- తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్, ఫైర్ సిలిండర్ తప్పనిసరిగా అందుబాటు-లో ఉంచాలన్నారు. బస్సులో సీట్లకు సరిపడా విద్యార్థులను మాత్రమే తీసుకెళ్లాలని పేర్కొన్నారు.


# తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అంతర్ జిల్లాల మోటార్ సైకల్ దొంగలు అరెస్టు.

**వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి.**

**వికారాబాద్, జూన్ 12, పద్మక్రాంతి ప్రతినిధి:**

జిల్లాలోని తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అంతర్ జిల్లా మోటార్ సైకల్ దొంగను అరెస్టు చేశామని జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి తెలిపారు. నేరం సంఖ్యా 131/2025, యూ. ఎస్ 303(2) బీఎన్ ఎస్ తాండూర్ టౌన్ పోలిసే స్టేషన్ పరిధిలోని వికారాబాద్ జిల్లా, యాలాల్ మండలంలోని కమల్ పూర్ గ్రామానికి చెందిన బోయిని శ్రీకాంత్ వయస్సు 24,వృత్తి ఆటో డ్రైవరుగా పని చేస్తున్నాడు.

ఇటీవల వాహనాల తనిఖీలో విలియం మూన్ చౌరస్టా వద్ద వెహికిల్ చెకింగ్ చేస్తుండగా హైదరాబాద్ రోడ్ నుంచి వస్తున్న ఒక వ్యక్తి బైక్ ని ఆపి తన బైక్ యొక్క డాక్యుమెంట్స్, అతని వివరములు అడిగే క్రమంలో అతను అట్టి బైక్ ను వదిలి పారిపోతుండగా అతనిని పట్టుకొని తాండూర్ పోలీసు స్టేషన్ కు తీసుకొని వచ్చి విచారించగా నేరం ఒప్పుకున్నాడు. ఈ వ్యక్తి హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాలలో మొత్తం 15 మోటార్ సైకిల్లను దొంగతనం చేసి, 10 మోటార్ సైకల్లను తాండూర్ మండలం లోని



బిజ్వార్ గ్రామస్తులకు అమ్మాడని చెప్పారు. 4 మోటార్ సైకల్లను తర్వాత అమ్ముకోవడానికి తన ఇంటివద్ద దాచి వుంచాడు. మిగిలిన 1 మోటార్ సైకల్ ను నడుపుతూ పట్టు పడ్డాడని పోలీసులు తెలిపారు. దొంగిలించిన మోటార్ సైకిల్ లలో 5 మోటార్ సైకిల్ సంబందించి తాండూర్ పోలీస్ స్టేషన్ నందు ఒక కేసు, సైబరాబాద్ పోలీసు కమిషనరేటు పరిదిలోని అల్లాపూర్, చందానగర్ పోలీసు స్టేషన్ లలో 4 కేసులు నమోదు అయ్యాయి. గతంలో కూడా ఇట్టి నేరస్తుడు యాలాల, కూకట్పల్లి, మియాపూర్, సనత్ నగర్, బంజారాహిల్స్, బాచుపల్లి, చందానగర్, మాదాపూర్ పోలిసే స్టేషన్లలో కేసులు నమోదై సుమారు 20 కేసులలో జైలుకు వెళ్ళివచ్చాడని పోలీసులు తెలిపారు. ఈనేరస్తుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని చెప్పారు. అతని వద్ద చాక చక్యంగా పట్టుకొని నేరస్థున్ని వద్ద నుండి 15 మోటార్ సైకళ్లను స్వాదీనం చేసుకొన్న( విలువ రూ . 7,50,000) అని తెలిపారు. ఈ దొంగతనం కేసును ఛేదించిన పట్టణ ఇన్స్పెక్టర్ జి.సంతోష్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ అబ్దుల్ సజీద్, క్రైమ్ సిబ్బంది,హెడ్ కానిస్టేబుళు అంజాద్ ,శివకుమార్, కానిస్టేబుళ్లు సాయప్ప , షబీల్ అహ్మెద్ లను జిల్లా ఎస్‌పి నారాయణ రెడ్డి అభినందించారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
( వాస్తవాలు వెలుగులోకి ) తెలుగు దినపత్రిక



## హరిహరవీరమల్లు ఎఫెక్ట్స్ కోసం
# భారీగా ఖర్చు

హరిహర వీరమల్లు చిత్రం భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతుంది. స్టోరీ డిమాండ్ చేయడం వల్ల ఎక్కువగా గ్రాఫిక్స్, వీఎఫ్ఎక్స్ వర్క్ అవసరం ఏర్పడింది. ఇరాన్ తో పాటు- ఇతర దేశాల్లో -టె-క్నికల్ వర్క్ జరుగుతున్నది. అయితే ఇంకా పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి కాకపోవడం, హడావిడిగా చివరి నిమిషంలో విడుదల చేయడం ఎందుకనే ఉ ద్దేశంతో మేకర్స్ మరోసారి మూవీని వాయిదా వేసినట్టు తెలుస్తుంది. ఇంకా ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుంది అనే దానిపై క్లారిటీ లేదు. ఇక ఇదిలా ఉంటే ఈ సినిమా వీఎఫ్ఎక్స్ వర్క్ నెవర్ బిఫోర్ లెవెల్లో ఉంటుంది అని మేకర్స్ ప్రామిస్ చేశా-రు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ బ్రో చిత్రం తర్వాత మళ్లీ సినిమా చేయలేదు. ఆయన సినిమాల కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. హరిహర వీరమల్లు చిత్రం జూన్‌లో విడుదల అవుతుందని ఆశగా ఎదురు చూసారు. కాని పలు కారణాల వలన వాయిదా పడుతూ వస్తుంది. హరిహర వీరమల్లు సినిమా ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం నిర్మాణ సారథ్యంలో రూపొందుతుంది. ఈ సినిమాకు ప్రముఖ దర్శకుడు క్రిష్ జాగర్లమూడితోపాటు- జ్యోతికృష్ణ దర్శకత్వ పర్యవేక్షణ బాధ్యతలు నిర్వర్తించారు. ఈ సినిమా వాస్తవంగా జూన్ 12వ తేదీన రిలీజ్ కావాల్సి ఉన్నప్పటికీ పోస్ట్ ప్రొడక్షన్ పనులు, కొన్ని వీఎఫ్ఎక్స్ వర్కులు పూర్తి కానందున మూవీ వాయిదా పడింది. తాజా సమాచారం ప్రకారం హరిహర వీరమల్లులో మొత్తం 6000 విఎఫ్ఎక్స్ షాట్స్ ఉన్నాయట. అలాగే ప్రతీ షాట్ లో 10 లేయర్స్ ఉంటాయని, మొత్తం వర్క్ అంతా ఒకెత్తు అయితే ఒక్క క్లైమాక్స్ పోర్షన్ విఎఫ్ఎక్స్ వేరే లేవల్‌లో ఉంటుందట.దీనికోసమే మేకర్స్ ఏకంగా 25 కోట్లు వెచ్చించినట్టుగా తెలుస్తుంది. సినిమా అద్భుతంగా వచ్చేందుకు మేకర్స్ ఎక్కడా కూడా కాంప్రమైజ్ కాకుండా సినిమాని ఆడియెన్స్ కి మంచి ఎక్స్ పీరియన్స్ ఇచ్చేలా సిద్ధం చేస్తున్నారట. జూన్ 12న రిలీజ్ కావల్సిన ఈ చిత్రం వాయిదా పడడంతో జులై 4న రిలీజ్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.. అయితే ఆ రోజు విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' విడుదల కానున్నట్లు- మేకర్స్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.



## సముద్రం సీన్ కోసం కష్టపడ్డాం

మెగా హీరో రామ్ చరణ్ నిర్మాణంలో, హీరో నిఖిల్ సిద్దార్థ్ నటిస్తున్న భారీ ప్రాజెక్ట్ 'ది ఇండియా హౌస్'. తాజాగా ఈ మూవీ చిత్రీకరణ సమయంలో ఓ అపశ్రుతి చోటుచేసుకుంది. ఈ ఘటన హైదరాబాద్ శంషాబాద్ సమీపంలో వేసిన భారీ సెట్‌లో బుధశారం రాత్రి జరిగింది. మూవీలో సముద్రపు సన్నివేశాల చిత్రీకరణ కొరకు ఏర్పాటు చేసిన భారీ వాటర్ ట్యాంక్ అకస్మాత్తుగా పగిలిపోయింది. దీంతో ఒక్కసారిగా పెద్ద ఎత్తున నీరు సెట్‌లోకి దూ-సుకువచ్చింది. ఈ ఘటనలో పలువురు సినిమా సిబ్బందికి స్వల్ప గాయాలయ్యాయి.. దీంతో వారిని వెంటనే హాస్పటల్‌కి పంపించారు. అయితే, తాజాగా ఈ సంఘటన పై హీరో నిఖిల్ స్పందించాడు.. ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ అనుభూతిని ఇవ్వాలనే ప్రయత్నంలో, కొన్నిసార్లు రిస్కులు తప్పవు. అలాంటి ఓ క్లిష్టమైన షాట్ తీస్తుండగానే ఈ ప్రమాదం జరిగింది. కానీ మా టీమ్ సకాలంలో స్పందించడంతో పెను ప్రమాదం తప్పింది. దురదృష్టవశాత్తూ కొన్ని ఖరీదైన పరికరాలను కోల్పోయాం. కానీ దేవుడి దయ వల్ల ఎవరూ గాయలు మాత్రమే అయ్యాయి అందరం క్షేమంగా ఉన్నాం' అని తెలిపారు నిఖిల్.

## బెంగాల్ ఫైల్స్ టీజర్ విడుదల

'ది కశ్మీర్ ఫైల్స్'తో 1990లలో జమ్మూ-కశ్మీర్‌లో చెలరేగిన తిరుగుబాటును కళ్లకు కట్టేలా చూపించిన దర్శకుడు వివేక్ అగ్నిహోత్రి. ఆయన రూపొందించిన తాజా చిత్రం 'ది బెంగాల్ ఫైల్స్'. మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్, పల్లవి జోషి, దర్శన్ కుమార్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఒకవేళ మిమ్మల్ని కశ్మీర్ కనుక బాధపెట్టి ఉంటే.. బెంగాల్ మిమ్మల్ని వెంటాడుతుందని టీమ్ పేర్కొంది. బెంగాల్‌లో ప్రజలు ఎదుర్కొన్న నాటి సమస్యలను దర్శకుడు ఈ సినిమాతో వెండితెరపైకి తీసుకువచ్చినట్లు- అనిపిస్తోంది. టీజర్‌లోని సన్నివేశాలు, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ ప్రేక్షకుల హృదయాలను కదిలించేలా ఉన్నాయి. సెప్టెంబర్ 5న ఈ సినిమా విడుదల కానుంది.




## బేబీబంప్‌తో లావణ్య త్రిపాఠి

మెగా బ్రదర్ ముద్దుల తనయుడు వరుణ్ తేజ్‌ని వివాహం చేసుకొని మెగా కోడలిగా మారింది లావణ్య త్రిపాఠి. ఈ జంట కొన్నాళ్లు సీక్రెట్‌గా ప్రేమాయణం నడిపి ఆ తర్వాత పెద్దల సమక్షంలో నిశ్చితార్థం చేసుకొని అనంతరం పెళ్లి పీటలెక్కారు. తాజాగా వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి మాల్దీవులలో ఎంజాయ్ చేస్తున్నారు. ఇలా మాల్దీవులలో ఈ ఇద్దరు తమ వ్యక్తిగత జీవితాన్ని గడుపుతున్నారు. అయితే వారు ఇలా టూర్ కు వెళ్ళినట్లు- సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మాల్దీవుల విహారయాత్ర నుండి ఒక పిక్‌ని లావణ్య త్రిపాఠి షేర్ చేసింది. మాల్దీవ్స్‌కి వెళ్లిన లావణ్య తన ఇన్‌స్టాలో భర్తతో కలిసి దిగిన పిక్ షేర్ చేయగా, ఇందులో లావణ్య బేబి బంప్‌తో కనిపిస్తుంది. ఇది చూసి నెటిజన్స్ క్యూట్ కామెంట్స్ చేస్తున్నారు. వెయిటింగ్ అంటూ ఆ పోస్ట్‌కి కామెంట్స్ పెడుతున్నారు. కాగా, 2023 నవంబర్‌లో ఇటలీలో జరిగిన ఒక విలాసవంతమైన డెస్టినేషన్ వివాహంలో వివాహం చేసుకున్నారు. ఈ జంట తరచుగా విహార యాత్రలకి వెళుతూ అందమైన క్షణాలను పంచుకుంటారు మరియు ఇప్పుడు లావణ్య పంచుకున్న పోస్ట్ మాత్ర వైరల్ అయింది. లావణ్య బేబి బంప్ పిక్ సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. లావణ్య కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే మెగా హీరో వరుణ్ తేజ్‌ను ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వివాహం తర్వాత సినిమా రంగానికి దూరమైన లావణ్య, ఇటీ-వల ఒక సినిమాతో రీఎంట్రీ- ఇవ్వనున్నట్లు- ప్రకటించారు. అయితే, ఆ తర్వాత తాను గర్భవతి కావడంతో ఆ షూటింగ్ కూడా మధ్యలోనే ఆపేసి, ప్రస్తుతం ఇంట్లోనే ఉంటూ విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇటీవల లావణ్య తన పెంపుడు కుక్క మరణించడంతో తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఎంతో అల్లారు ముద్దుగా పెంచుకుంటు-న్న తన పెంపుడు కుక్క మృతి చెందిన విషయాన్ని లావణ్య తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పంచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. తన పెంపుడు కుక్క మరణం లావణ్యని తీవ్ర భావోద్వేగానికి గురి చేసింది.






## గోపీచంద్ పుట్టినరోజు.. కొత్త మూవీ గ్లింప్స్ విడుదల


టాలీవుడ్ యాక్షన్ హీరో గోపీచంద్ ప్రస్తుతం ఓ విభిన్న కథతో రాబోతున్నాడు. ఈ సినిమా ఆయన కెరీర్‌లో 33వ ప్రాజెక్ట్ కావడంతో దీనిని 'గోపీచంద్ 33'గా ట్యాగ్ చేస్తున్నారు. 'ఘాజీ' వంటి చిత్రంతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు సంకల్ప్, ఇప్పుడు గోపిచంద్‌తో కలిసి ఈ స్పెషల్ కాన్సెప్ట్ ప్రాజెక్ట్‌ను అందిస్తున్నారు. ఇందులో భాగంగా జూన్12న గోపీచంద్ పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రం నుండి ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ వీడియో అభిమానుల్లో భారీ అంచనాలు రేకెత్తిస్తోంది. గ్లింప్స్‌లో గోపిచంద్ సరికొత్త గెటప్‌తో కనిపించడంతో పాటు- సినిమాలో సాంకేతికతకు ప్రాధాన్యతను హైలైట్ చేశారు. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఇంట్రస్టింగ్ గా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా గోపీచంద్ లుక్ మొత్తం మార్చేశాడు. ఇక ఈ సినిమా ఒక స్పెషల్ మిషన్ నేపథ్యంతో సాగుతుందన్న టాక్ ఉ ంది. గోపిచంద్ ఇందులో ఓ కమాండో రోల్‌లో నటిస్తున్నారని సమాచారం. ఇంటర్నేషనల్ లెవెల్‌లో మిషన్స్, హై -టె-క్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఇందులో కీలకంగా ఉండబోతున్నాయి. సంకల్ప్ రెడ్డి ÷-టసైల్‌కు తగ్గట్టుగా ఈ సినిమా స్క్రీన్ ప్లే చాలా కొత్తగా ఉ ంటుందని ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ సాగుతోంది. మొత్తంగా చూస్తే ఈ మూవీ మొదటి గ్లింప్స్‌తోనే ప్రేక్షకులలో భారీ హైప్ క్రియేట్ చేసింది. గోపీచంద్ మరోసారి తన యాక్షన్ మేనరిజంతో థ్రిల్ కలిగించబోతున్నాడన్న నమ్మకాన్ని ఈ వీడియో కలిగించింది.

## వెంకటేశ్, ఎన్టీఆర్‌లతో త్రివిక్రమ్ సినిమాలు

**అధికారికంగా ప్రకటించిన నిర్మాత నాగవంశీ**



ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ సినిమాలపై ప్రేక్షకుల్లో అంచనాలు ఎప్పుడు తారా స్థాయిలో ఉ ంటాయనే విషయం తెలిసిందే. కానీ గత కొద్ది రోజులుగా త్రివిక్రమ్ తదుపరి సినిమాల పై అనేక ఊహాగానాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో, ప్రొడ్యూసర్ నాగవంశీ వాటికి పూర్తి స్థాయి-ంలో క్లారిటీ ఇచ్చారు. తాజాగా నాగవంశీ తన ట్విటర్ ద్వారా.. 'ఇట్స్ అఫీషియల్... త్రివిక్రమ్ తదుపరి రెండు సినిమాలు ఇప్పటికే లాక్ అయ్యాయి. వాటిలో ఒకటి వెంకటేష్ గారితో, మరొకటి జూనియర్ ఎన్టీఆర్‌తో. త్రివిక్రమ్ పేరుతో వేరే హీరోల గురించి వస్తున్న కథనాలు కేవలం ఊహాగానాలు మాత్రమే' అని పేర్కొన్నారు. ఈ ప్రకటనతో త్రివిక్రమ్ అభిమానుల్లో నెలకొన్న సందేహాలకు చెక్ పడింది. ప్రత్యేకంగా వెంకటేష్, ఎన్టీఆర్‌లతో ఆయన రూపొందించనున్న సినిమాలపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇద్దరూ పాన్ ఇండియా స్థాయిలో పాపులారిటీ- కలిగిన స్టార్లు కావడం వల్ల, ఈ సినిమాల పై అటు- ఇండస్ట్రీలోను, ఇటు- ప్రేక్షకుల్లోను భారీ ఆసక్తి నెలకొంది. త్రివిక్రమ్ ÷-టసైల్‌లో వినోదం, భావోద్వేగం, క్లాస్-మాస్ మిక్స్ ఉండే ఈ రెండు ప్రాజెక్టులు ఎలా ఉండబోతున్నాయనే దాని పై అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



Printed, Published and Owned by Ganji. Venkatesh, Printed At Nandini Printers H.NO . 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 And Published From H.NO. 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 Telangana State. Editor Ganji Venkatesh
RNI NO: TELTEL /2022/85167, Phone NO 9705347284, Email ID:Padmakranthi2022@gmail.com.